

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 18 | అక్టోబర్ | 2025 | పేజీలు : 23





# నేడు బీసీ బంద్

మద్దతు పలికిన బిజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ , సీపిఐ, సీపిఎం , టిడిపి, ప్రజా సంఘాలు

ప్రతి మండలాల్లో బంద్ విజయవంతం పై బిసి సంఘాలు , అన్ని రాజకీయ పార్టీ లు దృష్టి

విద్యా సంస్థలు, సినిమా హాల్ లు, చిట్ ఫండ్స్,

చిరు వ్యాపారస్థులు బంద్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరిన బీసీ సంఘాల నేతలు

42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ ఉద్యమాలు కొనసాగుతాయి

ఉమ్మ డి జిల్లా వ్యాప్తంగా బైక్ ర్యాలీలు, ర్యాలీలు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్:** 42 శాతం రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ బీసీ జేఏసి ఆధ్వర్యంలో శనివారం (నేడు) బంద్ ఫర్ జస్టిస్ పేరు మీద బీసీ బంద్ కు పిలుపు ఇవ్వడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపాయి. నేడు జరగబోయే బంద్ కు బిజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సీపిఎం , టిడిపి , టిజిఎఫ్, ప్రజా సంఘా లు, బీసీ సంఘాలు , ఎమ్మార్పిఎస్, మాలమహానాడు , గిరిజన సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హాల్ లు, బ్యాంకులు , చిట్ ఫండ్స్ , చిరు వ్యాపారులు , రవాణాకు సంబం మిగతా 2లో..



## కోటగుళ్ళకు కాకతీయుల నాటి వైభవం తెస్తాం

అభివృద్ధి కోసంరూ 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు

ఆలయాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం

జిల్లాకే తలమానికంగా కోటగుళ్ల ను నిలుపుతాం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

2 లో

భద్రతా ప్రమాణాలు పాటిస్తూ

## బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




2 లో



మత్స్య శాఖ లో

## ఏసీబీ రైడ్స్

2 లో

ఏసీబీ గాలానికి చిక్కిన మత్స్య శాఖ అధికారులు

# నేడు బీసీ బంద్

మొదటి పేజీ తరువాయి..

దించిన ఆర్టిసి బస్సులు, ఆటోలు బంద్ లో పాల్గొనాలని బీసీ జేఏసి నాయ కులు విస్తృత ప్రచారాలు చేస్తున్నారు. బంద్ లో బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీకి మద్దతుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని ప్రజా సంఘాల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు , విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొంటున్నారని బీసీ జేఏసి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. జనాభాలో సగ భాగానికి పైన 60 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కోసం జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ కోసం జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడం తో బీసీలు రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేని కొంత మంది అగ్ర వర్ణాల వ్యక్తులు హైకోర్టు, సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. దీనితో ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల పైన హైకోర్టు స్టే ఇవ్వడం ద్వారా బీసీల రాజకీయ ఎదుగుదల కు గండి పడిందన్నారు. బీసీల కు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ బీసీ జేఏసి ఆధ్వర్యంలో నేడు బంద్ ఫర్ జస్టిస్ పేరు మీద బీసీ బంద్ కు పిలువు ఇచ్చినట్లు తెలిపారు.

# మత్స్య శాఖ లో ఏసీబీ రైడ్స్

## ఏసీబీ గాలానికి చిక్కిన మత్స్య శాఖ అధికారులు

హనుమకొండ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: మత్స్య కార సంఘంలో సభ్యత్వానికి లంచం డిమాండ్ చేసిన ఇద్దరు మత్స్య శాఖ అధికారులను శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టు కున్నారు. ఈ ఘటన హనుమకొం డ ములుగు రోడ్డు లోని మత్స్య శాఖ కార్యాలయంలో చోటు చేసుకుంది. మత్స్య కార సంహకార సంఘంలో సభ్యత్వం నమోదు కోసం ఆ సంఘం అధ్యక్షుడిని జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, ఫీల్ అసిస్టెంట్ హరీష్ లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్ర యించారు. బాధితుడి నుంచి 50 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ వరంగల్ రేంజ్ డిఎస్పీ సాంబయ్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు.

## 4.11 గుంటల భూమి

# శ్రీ భవానీ కుంకుమేశ్వరస్వామి దేవాలయానిదే

### హనుమకొండ అడిషనల్ కలెక్టర్ ప్రొసిడింగ్ జారీ

### స్వీట్లు పంపిణీ చేసి బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్న ధర్మకర్త మండలి, మహా రుద్ర యాగ సభ్యులు



పరకాల, అక్టోబర్ 17, మేజర్ న్యూస్, 4.11 గుంటల భూమి పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వరస్వామి దేవాలయానిదేనని పేర్కొం టూ హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రొసిడింగ్ అందచేశారు. కుంకుమేశ్వరస్వామి దేవాలయం భూమి సర్వే నెంబర్ 991 లో 4 ఎకరాల 11 గుంటల భూమి గత కొన్ని సంవత్సరాలుగా కొంత మంది అక్రమించుకున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. ఎన్ని కుట్రలు చేనిన స్వామి వారి భూమి స్వామి వారిదేనని అడిషనల్ కలెక్టర్ ప్రొసిడింగ్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న కుంకుమేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, ధర్మ కర్త మండలి సభ్యులు, మహా రుద్ర యాగ సభ్యులు బాణా సంచా కాల్చి , స్వీట్లు పంపిణీ చేస్తు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవస్థానం కమీటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# కోటగుళ్ళకు కాకతీయుల నాటి వైభవం తెస్తాం

గణపురం, రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య:కోటగుళ్ళకు కాకతీ యుల నాటి వైభవం తెస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావు లతో కలిసి కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపురం మండల కేంద్రంలోని కాకతీ యుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ సముదా యం పునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తెచ్చి భావితరాలకు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గుడిల అభివృద్ధికి 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని, ఇంకా 25 కోట్లు అవసరం ఉన్నాయని డిపిఆర్ తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి





సమర్పించామన్నారు. నియోజకవర్గంలోని పాండవుల గుట్టలు, గొడవటంచ, బుగులోని వెంకటేశ్వర స్వామి క్షేత్రాలు, మైలారం గుట్టలకు నిధులు మంజూరు చేయించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు భూపాల పల్లి నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివృద్ధి చేస్తామన్నారు. కోటగుళ్ల సందర్శన అనంతరం మండల కేంద్రంలో రెడ్డి గుడిని సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. త్వరితగతిన రెడ్డి గుడి సర్వే పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిడి లు ఇన్చార్జ్ నర్సింగ్ నాయక్ , నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బాణసంచా విక్రయాలు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ విక్రయదారులకు సూచించారు. శుక్రవారం దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయదారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక స మావేశాన్ని నిర్వహించారు. అగ్నిమాపక ,పోలీస్ అధికారులు పాల్గోన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసంచా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అనుమతుల కోసం వ్యాపారస్తులు ముందుగా తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారుల నుండి ఎన్.ఓ.సి పోందాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని నుండి అనుమతి పత్రాన్ని పోందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవన వాల్లో వ్యాపారం నిర్వహించుకోనేవారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ ఎనిమిది వందల రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చాలాను దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా విక్రయదారులు తప్పని సరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాదాన్ని నివారణకై






వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో ఉంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని తెలిపారు. గత అనుభవనాలను దృష్టిలో ఉంచుకొని వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండటమే పోలీ సుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా ఏలాంటి అనుమతు లేకుండా బాణా సంచా వ్యాపారం చేసే వా రిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టాస్క్ ఫోర్స్ పోలీస్ ప్రత్యేక తనీఖీ నిర్వహిస్తారని, ఎవరైన అనుమతులు లేకుండా బాణా సంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ప్రజలు సైతం దీపావళి పండుగను జరుపుకునే సమయంలో అప్ర మత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పిల్లల వద్ద ఉండాలని తెలిపారు. తగు జాత్రలు పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళీ పండుగను జరుపుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. సమా వేశం లో డీసీపీలు షేక్ అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారులు సుదర్శన్ రెడ్డి, రేమాండ్ బాబు, శ్రీధర్ రెడ్డి, అద నపు డీసీపీ రవి, ఎఎస్పీ శుభంతో పాటు ఏసీపీ జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావులు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న టేకు దొంగలను పట్టివేత



వెంకటాపురం, నూగూరు అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని ఎదిర సెక్షన్ లో అక్రమంగా టేకు దుంగలను ట్రాక్టర్ పై అక్రమంగాతరలిస్తున్న స్మగ్లర్లను అటవీ శాఖ



అధికారులు పట్టుకోవడం జరిగింది. ఫారెస్ట్ అధికారులకు నమ్మదగిన సమాచా రం అందిన వెంటనే, వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వంశీ కృష్ణ ఎదిర సెక్షన్ అధికారులు, సిబ్బందిని శుక్రవారం తెల్లవారుజామున అప్రమత్తం చేయడం జరిగింది . అనంతరం కొత్తపల్లి క్రాస్ రోడ్డువద్ద అడవుల నుండి బయలుదేరిన అక్రమంగా టేకుదిమ్మల ట్రాక్టర్ను గుర్తించారు. ట్రాక్టర్ ముందు, వెనుక భాగాల్లో ఇరువైపులా టేకు దుంగలను కట్టుకొని తరలిస్తున్న స్మగ్లర్లు పైఆకస్మిక దాడి చేయడంతో అడవుల్లోకి పరారయ్యారు. ట్రాక్టర్ను కలపతో సహా వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించి సీజ్ చేయడం జరిగింది. ఈ ఘటనపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ, కలపను స్వాధీనం చేసుకొని, కేసు నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎదిర సెక్షన్ ఆఫీసర్ జయసింగ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వసంత్, చంద్రమోహన్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# బీసీ రిజర్వేషన్ పై బిజెపి ద్వంద్వ వైఖరిని విడనాడాలి



చిట్యాల, అక్టోబర్ 17 మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాటకమాడుతున్నదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల రజినీకాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును, ఆర్డినెన్స్ ను అడ్డుకుంటూ రాష్ట్రంలో 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ కు బీజేపీ మద్దతు ఇచ్చిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం చలో రాజ్భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతూ కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అఖిలపక్షం సహకారంతో డిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని కోరారు.



# నూతన ఎంఈఓ ను కలిసిన ట్రస్మ జిల్లా నాయకులు

గణపురం,రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎండి అప్రోజ్ అహ్మద్ ను శుక్రవారం విద్యా వనరుల కేంద్రంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు ఉడుత సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి గ్యాం దంగి సతీష్, ఎంజీఎం పాఠశాల చెల్పూర్, ప్రాబెల్ పాఠశాల నుండి పబ్బా శంకర్ గౌడ్, నారాయణ స్కూల్ నుండి శశిధర చారి లు పాల్గొన్నారు.

# 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

## బీసీ సంఘాల జేఏసీ కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్

గణపురం రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఈ నెల 18న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ జిల్లా కో-కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ పిలుపునిచ్చారు. జిల్లా బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సన్నాహకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ శాతాన్ని 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను న్యాయస్థానం నిలిపివేయడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం బీసీ సామాజిక వర్గాల ఆకాంక్షలకు విరుద్ధమని, రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి ఎదురవుతున్న సవాళ్లను సంఘటిత పోరాటంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ సంఘాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు ఈ బంద్కు సహకరించాలని మల్లికార్జున్ కోరారు. రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని, ఈ బంద్ను విజయవంతం చేయడం ద్వారా బీసీల హక్కులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో



మండల జేఏసీ చైర్మన్ గా బత్తిని శివశంకర్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ గా పెంచాల రవీందర్, కో చైర్మన్లుగా కందుకూరి బ్రహ్మచారి, గొర్రె రవి యాదవ్, ఉల్లంగుల రాజు, మార్క కుమార్ గౌడ్, ఎర్రగొల్ల రాజు యదవ్, మామిడి రమేష్, కాంబత్తుల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ వర్కింగ్ చైర్మన్ గట్ల రాజన్న, మహిళా చైర్మన్ మేకల రజిత, మహిళా వర్కింగ్ చైర్మన్ జంబోజు పద్మావతి, కో చైర్మన్ తాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

## వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 17 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంవాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు డర్ర దామోదర్ మాట్లాడుతూ రేపు 18వ తారీకు శనివారం జరగబో యే తెలంగాణ రాష్ట్ర బందు కి పెద్ద సంఖ్య లో పాల్గొని బీసీ బందుని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో రేపు అనగా 18 వ తారీకు శనివారం రోజున జరగబోయే అటువంటి బీసీలకు 42 % రిజర్వేషన్లు సాధించుట కొరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంధు ప్రకటించడం జరిగింది ఆ బందు కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ రిజర్వేషన్లలో బీసీ ఏ కులాల జాబితాలో మూడవ కులం, బీసీ ఏ రిజర్వేషన్ కేటగిరీలో సీరియల్ నెంబర్ 3 లో వాడ బలిజ కులస్తులుగా అత్యధిక జనాభా కలిగి ఉన్న మనం 42% రిజర్వేషన్ లలో ఏ,బీ, సి డీ వర్గీకరణను స్థానిక సంస్థల్లో మరియూ చట్ట సభల్లో అమలు చేయించుకోవడానికి ప్రస్తుతం జరుగుతున్న రిజర్వేషన్ లు ఉద్యమంలో పోరాడవలసి ఉంటుంది.మనకు రావాల్సిన వాటా మనకు వచ్చేంతవరకు పోరాటాలు ఉద్యమాలు రాస్తారోకలు నిర్వహించి ఖచ్చితంగా సాధించుకోవలసిందే కావున ఎక్కడి కక్కడ శాంతి యుతంగా ప్రతి మండల కేంద్రంలో మన ప్రాంతాల్లో ఉన్న విద్యాలయాలు, ఆఫీసులు, వాణిజ్య వ్యాపార సంస్థలు, ఆర్టీసీ బస్సులు లారీలు ఇతర వాహనాలు ఏవి రోడ్లపై తిరగకుండా సంపూర్ణ మద్దతుకు సహకరించాలని కోరుతూ బంద్ ప్రశాంతం వాతావరణంలో బందును విజయవంతం చేసేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి బీసీ కులాలను కలుపుకొని కాపు మున్నూరు కాపు సోదరులు బెస్త సోదరులు యాదవ సోదరులు కుమ్మరి సోదరులు రజక సోదరులు నాయి బ్రాహ్మణ సోదరులు కంసాలి సోదరులు పెరిక సోదరులు కమ్మరి వడ్డెర సోదరులు గౌడ సోదరులు పద్మశాలి సోదరులు మైనారిటీ మిగతా బీసీ కులాలను కలుపుకుని తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్ పిలుపునిచ్చారు.

# విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## సిజీఆర్ఎఫ్ చైర్పర్సన్ వేణుగోపాల చారి



రేగొండ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో పేరుకుపోయిన విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం(సిజీఆర్ఎఫ్) చైర్పర్సన్ వేణుగోపాల చారి విద్యుత్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక(సిజీఆర్ఎఫ్)ను ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గణపురం, భూపాలపల్లి రూరల్, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల నుండి వచ్చిన విద్యుత్ వినియోగదారులతో మాట్లాడి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఇందులో భూపాలపల్లి రూరల్ నుండి ఒకటి, రేగొండ మండలం నుండి రెండు ప్రధాన సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే వినియోగదారుల ఫోరంకు తెలియజేయాలన్నారు. విద్యుత్ పంపిణీలో ఎదురయ్యే సేవా లోపాలను సత్వరమే సరిదిద్దడం కోసం ఈ వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా ఓవర్లోడ్ సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన చోట స్తంభాలు ఏర్పాటు చేసి కొత్త మీటర్లు ఇవ్వాలని, సర్వీసులను క్రమబద్ధీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు రమేష్, రామారావు, విద్యుత్ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి అదనంగా 90 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

## కృతజ్ఞతలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 90 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గురువారం పుష్పగుచ్ఛ అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. మామునూరు ఎయిర్పోర్ట్ విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, రన్వే పొడిగింపు, లైటింగ్, సెక్యూరిటీ ఫెన్సింగ్ వంటి కీలక పనుల కోసం రాష్ట్ర రూ.90 కోట్ల నిధులను మంజూరు ఇస్తూ జీవో జారీ చేసిందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల దీర్ఘకాల స్వప్నం అయిన మామునూరు విమానాశ్రయం త్వరలోనే పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించబోతోందని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వ్యక్తిగత చొరవతో మరో అడుగు ముందుకు పడింది అని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ భూ సేకరణ నిమిత్తం ఇప్పటికే రూ. 205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎయిర్పోర్ట్ అభివృద్ధి నేడు రూ.90 కోట్లు విడుదల చేయడం పట్ల



ఎమ్మెల్యే నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎయిర్పోర్ట్ ప్రాజెక్ట్పై చూపుతున్న దృష్టి అభినందనీయమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.



## అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా పనులు చేయాలి

### మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



తాడ్వాయి అక్టోబర్ 17మేజర్ న్యూస్ సూర్య : మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం ప్రాంగణ అభివృద్ధి పనుల మ్యాప్ ప్రకారం తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఆటంకం కలుగకుండా పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్, కాంట్రాక్టర్, ఆలయ కార్యనిర్వాన అధికారి వీరస్వామి, డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు,ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి



భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబరు 17, మేజర్ న్యూస్: భూపాలపల్లి మండలం మోరాంచపల్లి గ్రామంలో పశువుల కు గాలికుంటు వ్యాధి నివారణార్థం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఉచిత టీకా కార్యక్రమాన్ని శుక్రవారం మొరంచపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతు కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి ముడిపడి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఆవులు, గేదెలు, దూడలు, ఎడ్లకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయబడతాయని, ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలోని పాడి రైతులు, రైతు సోదరులు తమ పశువులకు తప్పక టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వెటర్నరీ అనిమల్ హస్బండ్రీ ఆఫీసర్ కుమారస్వామి అసోడా, అసిస్టెంట్ డైరెక్టర్లు టీ గోపాల కృష్ణ మూర్తి, జి. వెంకన్న గారు పశువైద్యులు డా. జె.తిరుపతి, డా. ఎస్. బాలకిషన్, డా. బి.రాజబాబు, డా.కే.ప్రశాంత్, గోపాలమిత్ర సూపెర్వైసర్ ప్రకాశ్ రెడ్డి గోపాల మిత్రులు,పశువైద్య సిబ్బంది, అలాగే మార్కెట్ చైర్మన్ పరకాల మాజీ శ్రీ చాడ రఘునాథరెడ్డి, ఎక్స్-ఎంపిటీసీ ఎన్. నర్సింహారెడ్డి, ఎక్స్-సర్పంచ్ ఎల్. వెంకన్న మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ప్రతినిధి అక్టోబరు 17. మేజర్ న్యూస్: చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ, మ్యుటేషన్, పరిహార చెల్లింపులు, ప్రాజెక్టు పనుల పురోగతిపై శాఖల వారీగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, న్యాయంగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో ప్రాజెక్టు సంబంధిత ఫీల్ స్థాయి సమస్యలను అధికారుల ద్వారా సమీక్షించి, తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి, ఇరిగేషన్, కాటారం, మహాదేవ పూర్ తహసీల్దార్లు నాగరాజు, రామారావు, కాటారం డిటి రామ్మోహన్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మెనూ ఖచ్చితంగా పాటించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఖానాపూర్ కేజీబీవీను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖనాపూర్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: మెనూ ఖచ్చితంగా పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారంవరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించి కూరల రుచిని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. మెనును ఖచ్చితంగా పాటించాలన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. కేజీబీవీ లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తలుపులు, ఇనుప గ్రిల్స్, టాయిలెట్ల మనమ్మత్తులను, ఆరో ప్లాంట్, కిచెన్ రూఫ్ తదితర పూర్తయిన పనులను కలెక్టర్ పరిశీలించారు. కోతులు వస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కోతులు రాకుండా వెంటనే మెష్ ఏర్పాటు చేయాలని డీఈ ను ఆదేశించారు. వారంలో ఒకరోజు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ డేగా నిర్ణయించి ఆరోజు పిల్లలతో అదే భాష రోజు మొత్తం మాట్లాడించాలని తెలిపారు. దీనితో వారి వకాబులరీ పెరుగుతుందన్నారు . విద్యార్థులతో ముచ్చటించి వారి సామర్థ్యాన్ని తెలుసుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఏమన్నా సమస్యలు ఉంటే ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ లో వేయాలన్నారు. క్రీడల కొరకు వాలీబాల్ , బాస్కెట్ బాల్, ఖో ఖో కోర్టులు కావాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరగా, తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రమేష్, టిఈడబ్ల్యూఐడిసి డిఈ అశోక్, జి ఈ సి ఓ ఫ్లోరెన్స్, ఎం ఈ ఓ శ్రీదేవి స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లి ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామరక్ష

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబరు 17, మేజర్ న్యూస్: తల్లి ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామ రక్ష అని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ముగింపు ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, పోషణ మాసంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు 4వ స్థానం లభించడం పట్ల మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని అభినందించారు.చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఇళ్లలో సహజసిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు. తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, వసతి గృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు నెల రోజుల పాటు నిర్వహించిన పోషణ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇలాంటి పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అంగన్ వాడి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ క్రమంలో చిన్నారులకు బాలామృతం, న్యూట్రిషన్ సప్లిమెంట్లు అందించడంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు పిల్లల అభివృద్ధి కేంద్రాలుగా, ప్రీ స్కూల్ల తరహాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నెల రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్ వాడి సిబ్బందిని అభినందించారు. అంగన్ వాడి సేవల్లో భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యేక కార్యాచరణ తో విజయోస్తు 2.0

### టార్గెట్ 1 ర్యాంక్ ... ప్రతి విద్యార్థి పాస్ కావాలి
### రాష్ట్ర స్థాయి లో జిల్లా కి మంచి పేరు రావాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: జిల్లా విద్యా వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్ని అంశాల్లో రాష్ట్ర స్థాయి లో మెరుగైన స్థానం లో జిల్లా నిలబడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.అదనపు కలెక్టర్, జిల్లా విద్య శాఖ అధికారి పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విజయోస్తు 2.0, పదవ తరగతి పరీక్షలు, డిజిటల్ లర్నింగ్ కరిక్యులం, లైబ్రరీ, తదితర అంశాల మీద శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుల తో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ విద్య సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా ను మొదటి స్థానం లో నిలబెట్టాలన్నారు. .ఇందుకు విజయోస్తు 2.0 కార్యాచరణ పక్కాగా ఉండాలని, అన్ని పాఠశా ల ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పరీక్ష రాసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో 5700 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నారని, మీరందరు పరీక్ష ల్లో ఉత్తీర్ణత సాధించేలా టీచర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.స్పెషల్ క్లాస్ లు నిర్వహించడం, సిలబస్ పూర్తి చేయడం, పేరెంట్స్ మీటింగ్ లు పెట్టడం తదితర అంశాల తో కూడిన కార్యాచరణ ను రూపొం దించాలని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు విద్య అందించే విషయం లోనిర్లక్ష్యం గా ఉండే వారిని సహించేది



లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా విద్య వ్యవస్థ ఇంకా మెరుగు పడాలని, నిరుపేద విద్యార్థుల కు మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఉన్నతమైన భోధన అందాలన్నారు. ఎంఈఓ, కాంప్లెక్స్ లెవల్ ప్రధానోపాధ్యాయులు రెగ్యులర్ గా స్కూల్స్ ని విజిట్ చేసి పాఠ్యంశాల భోధన తీరు ను అలాగే విద్యార్థులు అభ్యాసన సామర్థ్యలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలన్నారు.ఆన్లైన్ లో ప్రతి విద్యార్థి, టీచర్ ల ఫెషియల్ రికగ్నైజేషన్ సిస్టం ద్వారా రిజిస్ట్రేషన్ ను వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు.డిజిటల్ విద్యా విద్యార్థులకు జ్ఞానాన్ని అలాగే నైపుణ్యాలను సమర్థవంతంగా అందిస్తుందని, ఉపాధ్యాయులు ఆ దిశగా అప్ గ్రేడ్ అవ్వాలన్నారు. ఇంటి వద్ద మ్యాథ్స్,సైన్స్ క్లాసులలో వారానికి కనీసం మూడుసార్లు లాగిన్ అయ్యేటట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు. దీని ద్వారా నాలుగు నెలల్లో విద్యార్థులకు 36 రకాల నైపుణ్యాలు అందుతాయని పేర్కొన్నారు. పరీక్షలలో వచ్చిన రిపోర్ట్ ల ఆధారం గా విద్యార్థులకు మెడిసన్స్ ను అందించాలన్నారు. చెస్ నెటవర్క్ అనే ఎన్జీవో ప్రతినిధులు సుధీర్ కోదాటి, సంజయ్, హరి, రాజన్న 25 ప్రభుత్వ స్కూల్ లకు 4 చొప్పున చెస్ బోర్డు లను అందించారు సమావేశం లో డి ఆర్డీ ఓ వసంత, అసిస్టెంట్ డైరెక్టర్ సత్య నారాయణ మూర్తి, ఏ ఎం ఓ శ్రీనివాస్, కమ్యూనిటీ మొబైలైజేషన్ అధికారి నాగరాజు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు

# పంటల నమోదు తప్పని సరి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: పంటల నమోదు చేయించడం తప్పనిసరని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి ఇది తప్పనిసరి ఆధారం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు .రైతులు తమ పంటల వివరాలను తప్పని సరిగా పంటలను ఆన్లైన్ పద్ధతిలో నమోదు చేయించు కోవాలి తెలిపారు.సంబంధిత ఏఈఓ ల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పంట నమోదును పూర్తి చేయాలన్నారు.వరి, పత్తి,మొక్కజొన్న,కందులు,ఆయిల్పామ్, తోట పంటలు, కూరగాయలు, పూలు, పండ్ల ప్రస్తుత వ్యవసాయ సీజన్కు సంబంధించిన పంట వివరాలు సమయానికి నమోదు చేయాలి అన్నారు. నమోదు చేసిన పంట వివరాల ఆధారంగానే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మకాలు చేయగలుగుతారన్నారు. పంట నమోదు చేయని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ఉత్పత్తిని అమ్మకానికి అనుమతి పొందరని తెలిపారు. ప్రతి రైతు ఏ ఈ ఓ ని సంప్రదించి పంట నమోదు పూర్తి చేయాలన్నారు. అవసరమైతే మండల వ్యవసాయ కార్యాలయం వద్ద సహాయం పొందవచ్చన్నారు.పంట నమోదు ద్వారా నిజమైన రైతుల వివరాలు ఖచ్చితంగా నమోదు అవుతాయని, ప్రభుత్వ కొనుగోలు సకాలంలో జరుగుతాయన్నారు.దోపిడీ, నకిలీ నమోదు లాంటి సమస్యలు నివారించవచ్చని, రైతులు కనీస మద్దతు ధరను సులభంగా పొందుతారన్నారు. 100 శాతం పంట నమోదు సాధించడానికి గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందుతున్న రెండో రాజధానిగా వరంగల్

### వరంగల్ ఎయిర్పోర్ట్ నిర్మాణం అనేది వరంగల్ ప్రజల ఆకాంక్ష
### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందుతున్న రెండో రాజధానిగా వరంగల్ అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మామునూర్ ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు భూసేకరణపై జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద, ల్యాండ్ అక్విజేషన్ రిటైర్డ్ ఓఎస్డి మనోహర్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా జాయింట్ జనరల్ మేనేజర్ తులసి, మహాలక్ష్మి ల తో లైన్ డిపార్ట్మెంట్ లతో రివ్యూస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటు నిర్మాణానికి 220 ఎకరాల వ్యవసాయ భూ సేకరణకు ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ లో ఎయిర్పోర్ట్ నిర్మాణం అనేది వరంగల్ ప్రజల ఆకాంక్షన్ని, హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందుతున్న రెండో రాజధానిగా వరంగల్ ను పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు మామునూర్ ఎయిర్పోర్ట్ భూసేకరణ పనుల పురోగతిపై రివ్యూ చేసినట్లు తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ మరియు వరంగల్ ఆర్డీవో ఇన్చార్జ్ విజయలక్ష్మి, ఖిలా వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్, ఆర్టిఓ ఆఫీస్ డీవీఓ ఫణి కుమార్ ఎస్. ఇ. ఇరిగేషన్ వరంగల్ హెచ్.వి రాంప్రసాద్, మిషన్ భగీరథ డి జీవన్, ఎన్పీడీసీఎల్ ఏ డి ఈ చంద్రమౌళి, లీగల్ మెట్రాలజీ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ సృజన సర్వేయర్ రజిత మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## బీసీ బందు కు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

టేకుమట్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : నేడు( శనివారం) జరిగే బిసి బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్ కు మద్దతుగా టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని, 42 శాతం బిసి రిజర్వేషన్ కావాలని బిసి సంఘాలు ఇచ్చిన బంధుకు మద్దతుగా టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకి చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించాలని, బిసి రిజర్వేషన్ పై బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. బిసిలకు రిజర్వేషన్ ఖచ్చితంగా కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల నాయకులు అది రఘు, బందెల నరేష్, పోతన వేణి ఐలయ్య, కొండ్ర ఓదెలు,అచ్చే లచ్చయ్య, లడే నవీన్ కుమార్, అచ్చే కుమారస్వామి, ఎండి అక్రమ్, ఆకునూరి జగన్, సారయ్య, కర్రే శంకర్, పులి రాజేందర్, సురేష్, నాగరాజు, అప్పని స్వామి, గంగయ్య, కిరణ్, మంచాల మల్లేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఆర్ తో ప్రాణాలు కాపాడొచ్చు

### ఈఎంటి హరి ప్రసాద్



టేకుమట్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి, గ్రామ ప్రజలకు సిపిఆర్ పై అవగాహన వారోత్సవాల సందర్భంగా జీవీకే ఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ సిబ్బంది టేకుమట్ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఆర్ పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ హరి ప్రసాద్ స్వయంగా సిపిఆర్ చేసి చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఆర్ కార్డియో ఫల్మనరీ రీసెస్సిటేషన్ తో ప్రాణాలు కాపాడొచ్చు అన్నారు. సిపిఆర్ అనేది ఒక అత్యవసర ప్రాణ రక్షణ పద్ధతి అని ఎవరికైనా శ్వాస తీసుకోవడం గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు మెదడు ఇతర ముఖ్య అవయవాలకు రక్తాన్ని ఆక్సిజన్ ను సరఫరా చేయడానికి ఇది సహాయపడుతుందని తెలిపారు. సిపిఆర్ లో ప్రధానంగా చాతిని గట్టిగా వేగంగా నొక్కడం గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే అందించవలసిన అత్యవసర చికిత్స అని తెలిపారు. అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు సిపిఆర్ చేసి ప్రమాదం నుంచి కాపాడవచ్చు అన్నారు. కార్డియాక్ అరెస్ట్ అయితే 108 అంబులెన్స్ కు సమాచారం ఇస్తూనే వాహనం వచ్చేవరకు సిపిఆర్ చేస్తే ప్రాణాలు దక్కుతాయి అని ఆయన తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేసే విధానం పై గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలకు మెడికల్ టెక్నీషియన్ హరిప్రసాద్ అవగాహన కల్పించారు. సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా 108 సిబ్బందిని గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ రాజు నాయక్, పైలెట్ చేరి రవీందర్, ఈఎంటి హరిప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది నిమ్మల బాలయ్య, సంజీవ్, అశోక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు బీజేపీ పూర్తి మద్దతు

### జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

ములుగు టౌన్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రవ్యాప్తంగా శనివారం ( నేడు ) జరుగనున్న బీసీ బంద్ను విజయవంతం చేయాలని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న వైఖరిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బలరాం మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించినా, అమలులో మాత్రం చిత్తశుద్ధి చూపలేదని విమర్శించారు. హైకోర్టు స్టే రావడం ద్వారా ప్రభుత్వ కుటిలనీతులు బహిర్గతమయ్యాయ న్నారు. రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేయడం తప్ప మరేమీ చేయలేదని అన్నారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్లో ఉండగానే ప్రభుత్వం జీవో జారీ చేయడం, తర్వాత న్యాయపరమైన అడ్డంకులు తలెత్తడం అంటే ప్రజలను మభ్యపెట్టడమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించిందని, కానీ ఫలితంగా నిరాశే మిగిలిందని ఎద్దేవా చేశారు. బీసీలకు నిజమైన న్యాయం చేయగల పార్టీ బీజేపీ మాత్రమేనన్నారు. ప్రభుత్వం చట్టపరమైన ప్రక్రియ ద్వారా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నం చేయాలని బలరాం సూచించారు. రేపటి బంద్




కార్యక్రమానికి విద్యా సంస్థలు, వ్యాపార వర్గాలు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్యా జవహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, కార్యాలయ కార్యదర్శి సూర్యదేవర విశ్వనాథ్, ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, జిల్లా నాయకులు దొంతి రెడ్డి రవి రెడ్డి, ఎల్కతుర్తి రాజన్న, రఘువీర్, అగ్గి శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య

### తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

### ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు రామ్ రాం చందర్ మాదిగ

### ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ

టేకుమట్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయి పైన జరిగిన దాడి ని నిరసిస్తూ టేకుమట్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించి, తహసీల్దార్ కె విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రాం చందర్ మాదిగ హాజరై





మాట్లాడుతూ సుప్రీంకోర్టుపై ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గవాయి పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎవరైతే దాడికి పాల్పడ్డారో వారిని దాడి వెనుక ఉండి ప్రోత్సహించిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టబద్ధంగా శిక్షించాలని అదే కాకుండా ప్రధానంగా దళితులపై దాడులను ఖండిస్తున్నామని ఇలాంటి దాడులు సమాజంలో తప్పుడు సంకేతాలకు దారితీస్తాయని ఇప్పటికైనా అధికారులు దళితులపై దాడులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ,జిల్లా నాయకులు అక్కల రాజయ్య మాదిగ,జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ఎం ఆర్ పి ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అంబాల కుమార్ మాదిగ, బోయిని శ్రీకాంత్ మాదిగ, ఇల్లందుల సుమన్ మాదిగ, కోలుగూరి నాగరాజు మాదిగ, బొజ్జపెల్లి రాజయ్య మాదిగ, మారపెల్లి సమ్మయ్య మాదిగ, దాసారపు సమ్మయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మాంటిసోరి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

కాటారం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: కాటారం మండల కేంద్రంలోని మాంటిసోరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సునీష్, ధన్య, డైరెక్టర్ రమణారెడ్డి జ్యోతి పజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగ చేసుకుంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత దీపావళి నిర్వహించుకొని పర్యావరణ సంరక్షణలో ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. దీపావళి పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకోవాలని కుటుంబంలోని సభ్యులందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.టపాసులు కాల్చేట పుడు జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల





ఆవరణంలో బాణాసంచా కాల్చారు.దీపావళి విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు పండగల గురించి తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్

## సత్ప్రవర్తనతో ఉన్నవారిపై రౌడీషీట్ ఎత్తివేత

## ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి. ఐపీఎస్

ములుగు క్రైమ్, అక్టోబర్ 17: (మేజర్ న్యూస్ సూర్య ): శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, ఎటువంటి అవాంఛనీయ నేరలు జరగకుండా ముందస్తు చర్యలుగా ములుగు జిల్లా పోలీస్ విభాగం ప్రత్యేక నిఘా చర్యలను చేపట్టినది తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపిఎస్ ఆదేశాల మేరకు, ములుగు జిల్లా పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీటర్లకు ప్రతి నెలా క్రమం తప్పకుండా ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించాలని, వారి కదలికలపై నిఘా ఉంచాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి. ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.ఎస్పీ ఆదేశాల ప్రకారం, ముందస్తు చర్యలలో భాగంగా ములుగు జిల్లా పోలీస్ అధికారులు మొత్తం 69 రౌడీ షీటర్లు,128 సస్పెక్ట్ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి, వారి కదలికలపై మరింత నిఘా పెంచారు.ఈ సందర్భంగా, ఏవైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లను హెచ్చరించారు.గత సంవత్సర కాలంగా



సత్ప్రవర్తన కలిగి ఉన్న 20 మంది పై రౌడీషీట్, 53 మంది పై సస్పెక్ట్ షీట్ లు మొత్తంగా 73 మంది పై షీట్ లు ఎత్తివేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ములుగు ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ములుగు పోలీస్ ఎల్లప్పుడూ కట్టుబడి కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.





# విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



## సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ వేణుగోపాల చారి

రేగొండ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):జిల్లాలో పేరుకుపోయిన విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం(సిజిఆర్ఎఫ్) చైర్పర్సన్ వేణుగోపాల చారి విద్యుత్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక(సిజిఆర్ ఎఫ్) ను ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గణపురం, భూపాలపల్లి రూరల్, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల నుండి వచ్చిన విద్యుత్ వినియోగదారులతో మాట్లాడి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఇందులో భూపాలపల్లి రూరల్ నుండి ఒకటి, రేగొండ మండలం నుండి రెండు ప్రధాన సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే వినియోగదారుల ఫోరంకు తెలియజేయాలన్నారు. విద్యుత్ పంపిణీలో ఎదురయ్యే సేవా లోపాలను సత్వరమే సరిదిద్దడం కోసం ఈ వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా ఓవర్లోడ్ సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన చోట స్తంభాలు ఏర్పాటు చేసి కొత్త మీటర్లు ఇవ్వాలని, సర్వీసులను క్రమబద్ధీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు రమేష్, రామారావు, విద్యుత్ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో సీపిఆర్ పై 108 సిబ్బంది అవగాహన



మల్హర్, అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్లలోని గిరిజన ఆశ్రమపాఠశాలలో శుక్రవారం 108 అంబులెన్సు సిబ్బంది ఈఎమ్ టి శ్రీకాంత్, పైలట్ పైడాకుల సంపత్ ల ఆద్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సీపిఆర్ పై అవగాహనా కల్పించారు. సీపిఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహనా కల్గి ఉండాలని మన కల్లెదుట గుండె నొప్పితో ఎవరైనా పడిపోతే వెంటనే 108 కి ఫోన్ చేసి ఆంబులెన్స్ వచ్చే లోపు ఛాతీ భాగంలో సెకనుకు రెండు సార్లు ప్రెస్ చేయాలని సూచించారు. అలాగే రోగికి నోటి ద్వారా గాలి ఊదుతు ఆక్సిజన్ అందించే విధానాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ మోసం వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య



మల్హర్,అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మల్హర్ రావు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తాండ్ర దినేష్ మాదిగ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ముఖ్యంగా ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి జరగడం అవమానకరమని అన్నారు. దాడికి పాల్పడిన వారిని, ప్రేరేపకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులు తీవ్రంగాఖండించారు. ఇలాంటి దాడులు సమాజంలో తప్పుడు సంకేతాలు పంపుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు మాదిగ, అరుణ్, చరణ్, ఆది, రోజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న దీపావళి జరుపుకోవాలి

### దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేణుగోపాలాచార్యులు



గణపురం,రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 21న దీపావళి పండుగ జరుపుకోవాలని గణపురం శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సౌరమాన శాస్త్ర ప్రకారం ఈనెల 20 సోమవారం నరక చతుర్దశి భోగి పండుగ, 21 మంగళవారం కేదారేశ్వర వ్రతం దీపావళి పండుగ తెల్లవారి బుధవారం 22న నోములు కేదారేశ్వర స్వామిని ఎత్తుకునే కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

# పోషక ఆహార నియమాలను పాటించాలి



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 17 ,మేజర్ న్యూస్: పోషక ఆహార నియమాలను పాటించాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన పోషణ మాసం ముగింపు సమావేశాన్ని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్లలో ప్రతిరోజు కోడిగుడ్లు పాలు ఇస్తున్నారని వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని తెలిపారు. తెల్లటి అన్నం తినడం వల్ల రక్తము రాదని, ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు బిడ్డకు కనీసం మూడు సంవత్సరాల గ్యాప్ ఉండాలన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పని సరిగా అంగన్వాడి కేంద్రంలోని పాలు గుడ్లు ఆహారం తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్నమన్నారు.ఇందులో భాగం గా ఆరోగ్య జీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూమహిళలు, గర్భిణీ ల శిశువుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు .ఈ విషయం



**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు కావాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



లో హెల్త్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయము గా చాలా బాగా పని చేస్తూన్నరన్నారురక్త హీనత లేకుండా చూడడం లో మరింత దృష్టి పెట్టాలనిగర్భిణీ లకు ఇస్తున్న ఆహారాన్ని వారు మాత్రమే తినాలని, ఇతరులు వినియోగం చేసుకోవద్దని తెలిపారు. నిర్ణిత గడువు లోపు తీసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న చిన్న పిల్లలను చూసుకోవడం లో అంగన్వాడీ టీచర్లు బాధ్యతయుతం గా ఉంటారని అందుకు వారిని అభినందించాలన్నారు. ఫ్రీ ప్రైమరీ విద్య కి సంబందించి ఎలా భోదిస్తే పిల్లల కు సులభం గా అర్ధమవు తుందో అలాగేఅంగన్వాడీ టీచర్లు చెప్పాలన్నారు. గ్రామాల లోని విద్యార్థులుప్రయివేట్ పాఠశాల లకు వెళ్ళకుండా నర్సరీ స్థాయి నుండే ప్రభుత్వ పాఠశాల కు వచ్చేలా ప్రతీ టీచర్ కృషి చేయాలన్నారు.పోషణ మాసం లో భాగం గా జరిగే కార్యక్రమల ద్వారా గర్భిణీ లకు, శిశువులకి మంచి ఆరోగ్యం పట్ల అన్ని అంశాల మీద అవగాహన పెరగాలన్నారు.వ్యక్తి గత శుభ్రత, ఐరన్ టాబ్లెట్ లు వేసుకోవడం, ఫీడింగ్ విషయం లో జాగ్రత్త ల మీద అందరికి అవగాహన ఉండాలని తెలిపారు. గర్భిణి స్థాయి నుండి బిడ్డ కు 3 సంవత్సరాలు వచ్చే వరకు ఆ మహిళ ను జాగ్రత్త గా చూసుకుంటేనే వారి ఆరోగ్యనికి మంచి పునాది వేసినట్టు అవుతుందన్నారు. ప్రతి బుధవారం జరిగే



సామ్ నామ్ సమావేశాల్లో సంబంధిత గర్భిణీ ల భర్త, అత్త మామ లను కూడా భాగస్వామ్యం చేసి గర్భిణీ ల ఆరోగ్య పరిస్థితి ని వివరించాలన్నారు.రెగ్యులర్ గా పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో చివరగా స్టేషన్గన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ముఖ్యంగా రక్తహీనత లోపంపై చర్చించి ఐరన్ కాల్షియం టాబ్లెట్లు పండ్లు, పంపిణీ చేశారు. ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు,ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం పోషక ఆహారం పై అవగాహన కై ఏర్పాటు చేసినటువంటి స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమం లో ఆర్డీ వో గోపిరామ్, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## బంజారా భవన్ నిర్మించాలి

## 5 కోట్లు కేటాయించండి

**వేం నరేందర్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే**



మహబూబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17,మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాబాద్ లో సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని మహబూబాబాద్ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మించాలని ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళీ నాయక్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి, భవన నిర్మాణం కొరకు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని వారిని కోరినట్లు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ బానోత్ నెహ్రు రాథోడ్, కునోృత్ హట్యా నాయక్, దారవత్ స్వామి,దారవత్ భాస్కర్,బోడ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీచరలోని సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

వేలేరు, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీహెచ్ సీ), పీచర లోని ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు.





వైద్యులు సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ గదిని తనిఖీ చేసి మందుల నిల్వలను పరిశీలించారు. మందులు సరిపోను నిల్వ ఉన్నాయా, ఎలా ఇండెంట్ చేస్తున్నారు, బీపీ, షుగర్, ఐరన్ పోలిక్ మాత్రలు ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు ఎంతమంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారని, ఓపీతోపాటు ప్రతిరోజు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు ప్రతిరోజు ఎంతమందికి చేస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఫార్మసీ, ఓపీ, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరు బాగుండాలని అన్నారు. ఫార్మసీలో సరిపోను మందుల నిల్వలను ఉంచాలన్నారు. అదేవిధంగా పీచరలోని సబ్ సెంటర్ ను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అక్కడ లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మేఘన, స్థానిక తహసిల్దార్ కోమి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీతోనే బీసీలకు న్యాయం

### 18న బంద్ కి బీజేపీ సంపూర్ణ మద్దతు

### బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్

వర్ధన్నపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు శనివారం 18న బీసీ బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా, స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గడం, రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని జడ సతీష్ ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, కోర్టు తీర్పు నిదర్శనమని సతీష్ అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు. బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని,42 శాతం పేరిట కాంగ్రెస్ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని,ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి,రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై



బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని సతీష్ వెల్లడించారు రేపటి బంద్ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు ఇవ్వాలని వెల్లడించారు. స్థానిక సంస్థల్లో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే, 2019లో 23 శాతానికి కుదించారని, రిజర్వేషన్ల విషయంలో బీసీల కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ, చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డు పడటం అంటే సామాజిక న్యాయానికి, సహజ న్యాయానికి అడ్డుపడటమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా, పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని, రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని డిమాండ్ చేసారు. రేపు 18 న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ కి విద్యా సంస్థలు, కళాశాలలు, వ్యాపార రంగాలు మరియు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర బందు కు సంపూర్ణ మద్దతు తెలిపిన మున్నూరు కాపు సంఘం

### భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ దనపనేని వెంకటేశ్వరరావు



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 17 సూర్య మేజర్ న్యూస్ : ము లుగు జిల్లా వెంకటాపురం మండలం 18వ తారీకు శనివారం జరగబోయే తెలం గాణ రాష్ట్ర బీసీ బందు వ్యా పారస్తులు, తెలంగాణ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని బీసీ బందుకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని, రిజర్వేషన్లలో బీసీ లకు 42 శాతం కల్పించాలని, చట్ట సభల్లో మున్నూరు కాపులకు ప్రత్యేక స్థానం కల్పించాలని భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ దనపనేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కావున శాంతి యుతంగా మండల కేంద్రంలో ఉన్న విద్యాలయాలు, కార్యాలయాలు, వాణిజ్య వ్యాపార సంస్థలు, సహకరించా లని బందును విజయవంతం చేయాలని వెంకటాపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షు కార్యదర్శులు జక్కుల శ్యామ్ పటేల్, చేరు రాంబాబు పటేల్ పిలుపునిచ్చారు,

# పాఠశాలలో స్కావెంజర్ల పాత్ర కీలకం

### మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్

తాడ్వాయి అక్టోబర్ 17మేజర్ న్యూస్ సూర్య : పాఠశాలల్లో స్కావెంజర్ల పాత్ర కీలకమని మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని ప్రతి పాఠశాలలో ఆరోగ్యకరమైన అభ్యాసన వాతావరణం సృష్టించడంలో స్కావెంజర్ల పాత్ర ముఖ్యమైనది అన్నారు. పరిసరాల పరిశుభ్రత మొక్కల పెంపకం,తరగతి గదుల పరిశుభ్రత, మూత్రశాలలు, మరుగుదొడ్లు తో పాటు పాఠశాల తదితరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక, రిసోర్స్ పర్సన్ సురేందర్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు, సిఆర్పి రవికుమార్ వివిధ పాఠశాలల



స్కావెంజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ సైదులు పాషా



గణపురం,రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య:నేషనల్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ సైదులు పాషా ఎన్నికయ్యారు. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆల్ ఇండియా పసుమాంబ దళిత్ ముస్లిం ఓ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఫకీర్ జాంగిర్ భాష ఈ ఎన్నికను శుక్రవారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు చారి ఎమ్మార్పీఎస్ నాయకులు జడ్చర్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాజీ యాదయ్య లు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

### మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 17 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో శుక్రవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం జూనియర్ కాలేజీ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు కాలేజీ లెక్చరర్స్. ఉపాధ్యాయులకు సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది డాక్టర్ అవగాహన కల్పిస్తూ వయసుతో సంబంధం లేకుండా





చాలామంది హార్ట్ ఎఫెక్ట్ తో చనిపోతున్నారు గుండెపోటు వచ్చిన వారికి సి పి ఆర్ అనేది కీలక పాత్ర ప్రోత్సహిస్తుంది ఈ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ చైతన్యం పొందాలన్నారు గుండె ఆగిపోవడం శ్వాస తీసుకుని ఇబ్బంది కలుగుతున్నప్పుడు సి పి ఆర్ చేపడితే రక్తప్రసరణ జరిగి ప్రాణాలు నిలుపుకోవచ్చు వైద్య అధికారి విద్యార్థులకు తెలిపారు ఈ మధ్యకాల లో గుండెపోటు మరణాలు పెరిగాయని దీనిపై అందరూ అవగాహన పెంచుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జూనియర్ కాలేజీ లెక్చరర్స్ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు. హెచ్ ఈ ఓ కోటిరెడ్డి. స్టాఫ్ నర్స్. స్వప్న. ఏఎన్ఎం భారతమ్మ. హెల్త్ అసిస్టెంట్ రాఘవులు. ఆశా కార్యకర్తలు



పాల్గొనడం జరిగింది.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



చిట్యాల, అక్టోబర్ 17 మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికలలో ముగ్గరు పిల్లల నిబంధ నను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1995 లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ముగ్గరు పిల్లలు సంతానం ఉంటే స్థానిక సంస్థలలో పోటీ చేయుట అనర్హులని జీవో అమలులో ఉందన్నారు. ఆప్పటి నుండి ముగ్గరు సంతానం కలిగిన వారు ఎన్నికలలో పోటీ చేయకుండా తీవ్ర ఆవేదనతో ఉండేవారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ కమిటీ సమావేశంలో ముగ్గరు పిల్లలుంటే పోటీకి అర్హత తొలగించడం సంతోష కరమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు కంటే ఎక్కువ ఉన్న పోటీ చేయవచ్చునని జీవోను తీసుకొచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, నియోజ కవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు ఆయన చెప్పారు .ఈ కార్యక్రమంలో దొడ్డి కిష్టయ్య, దబ్బెట రమేష్, రాజేష్ ఖన్నా, మటికే రవీందర్, నల్లబెల్లి విజేందర్, సిరిపురం కుమారస్వామి, కొర్రి సాంబశివుడు, గడ్డం కొమురయ్య, గుండెపురెడ్డి రవీందర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ రావు, బొమ్మ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు




చిట్యాల, అక్టోబర్ 17 మేజర్ న్యూస్: పత్తి సాగు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా విక్రయాలు చేసేలా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆవరణలో పత్తి విక్రయాలపై సూచనలతో కూడిన వాల్ పోస్టర్లను ఆమే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి రైతులు ముందస్తు కిసాన్ స్లాట్ బుకింగ్ చేసుకొని సమీపంలో మిల్లుల వద్ద విక్రయించుకోవాలని పంట నమోదుతో పాటు బ్యాంకుకు తమ ఆధార్ కార్డును లింకు చేసుకోవాలని సూచించారు. దళారులకు పత్తి అమ్మి రైతులు మోస పోవద్దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి లా షరీఫ్ సూపర్ వైజర్ రాజేందర్, మార్కెట్ కమిటీ సిబ్బంది రాజు, పడిదల దేవేందర్, అల్లం సమ్మయ్య, రైతులు సుంచు తిరుపతి, సరిగొమ్ముల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

## ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్

### ఎస్టీయు మండల శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### మండల అధ్యక్షులు కందిక రాజు

### ప్రధాన కార్యదర్శి రసపుత్ రాజకుమార్





తాడ్వాయి అక్టోబర్ 17మేజర్ న్యూస్ సూర్య : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్దామని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ అన్నారు.మండల కేంద్రంలో (ఎస్.టి.యు) స్టేట్ టీచర్స్ యూనియన్ తాడ్వాయి మండల నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.స్టేట్ టీచర్స్ యూనియన్ తాడ్వాయి మండల శాఖ అధ్యక్షులుగా కందిక రాజు, ప్రధాన కార్యదర్శిగా రసపుత్ రాజు కుమార్, మహిళా అధ్యక్షురాలు గా బి సుమలతదేవి, కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గా గోవింద రావు పేట్ మండల అధ్యక్షుడు బానోతు విజయ్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటాలతో సమస్యల పరిష్కారం సాధించే సంఘం (ఎస్టియు) స్టేట్ టీచర్స్ యూనియన్ అని అన్నారు. నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి, ఉపాధ్యాయుల బానిస సంకెళ్లు తెంచి, ఉపాధ్యాయుల హక్కులకై వివిధ రూపాలలో పోరాటాలు చేసిన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్ టి యు అని, అప్పటినుంచి ఇప్పటివరకు విద్యారంగ,ఉపాధ్యాయుల సర్వీస్ సమస్య ఏదైనా అది ఎస్టియు చేసిన వివిధ పోరాటాల ఫలితమే అని అన్నారు.సంఘా బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం క్రిష్ణయ్య,జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్,జిల్లా కౌన్సిలర్ జన్ను శ్యామ్సన్ సభ్యులు నర్సింహ,సతీష్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాష్ట్ర బంద్ కు యాదవ సంఘం సంపూర్ణ మద్దతు

## కాటారం డివిజన్ యాదవ సంఘం అధ్యక్షులు

## ఆత్మకూరు స్వామి యాదవ్



కాటారం, అక్టోబర్ 17, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ బిల్లును గవర్నర్ ఆమోదించని వైఖరిని నిరసిస్తూ జీవో 9 ఆర్డినెన్స్ పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించడానికి వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ బంద్ కు యాదవ సంఘం సంపూర్ణ మద్దతిస్తుందని యాదవ సంఘం కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు ఆత్మకూ రి స్వామి యాదవ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్ లోని వ్యాపారస్తులు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు, వస్త్ర దుకాణాలు, మెకానిక్ షాపులు, ఆటో కార్మికులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో 42% రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాల ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను యాదవ సంఘం క్రియాశీలకంగా బరపరుస్తుందని పేర్కొన్నారు.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య



మల్హర్,అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మల్హర్ రావు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తాండ్ర దినేష్ మాదిగ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ముఖ్యంగా ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి జరగడం అవమానకరమని అన్నారు. దాడికి పాల్పడిన వారిని, ప్రేరేపకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులు తీవ్రంగాఖండించారు. ఇలాంటి దాడులు సమాజంలో తప్పుడు సంకేతాలు పంపుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు మాదిగ, అరుణ్, చరణ్, ఆది, రోజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ లు కూడా ఆలోచించే విదంగా బంధు ఉండాలి

## సీపీఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 17 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో బి సి హక్కుల సాధన సమితి జేఏసీఆధ్వర్యం లో శనివారం ఉదయం నుండి తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ధర్నాను బి సి సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు,ప్రతీ ఒక్కరూ ధర్నా లో పాల్గొని జయప్రదం చేయాలనిసీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సీపీఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు.కోరారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని 55 శాతం జనాభా కలిగిన అన్ని విధాలా హర్హత కలిగిన బీసీలకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలనీ చూస్తున్నా వారికి కనువిప్పు కలిగే విధంగా ఉండాలని, కోర్ట్ లు కూడా ఆలోచించే విదంగా బంధు ఉండాలని, ప్రతీ బీసీ అక్టోబర్ 18 న ఉదయం నుండి బాగ స్వాములు, కావాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులను, బీసీ సంఘాల నాయకులను, అందరిని అధిక సంఖ్యలో పాల్గొని బందు నీ జయప్రదం చెయ్యాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు . సీపీఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు. పిలుపునిచ్చారు.

# నేటి బీసీ బంద్ విజయవంతం చేయండి

**జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్**

**మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు ముదిరాజ్**

మల్హర్,అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : నేడు జరగబోయే బీసీ జేఏసీ పిలుపు మేరకు నిర్వహించే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్, మల్హర్ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు ముదిరాజ్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల పెద్దమ్మ గుడిలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతాన్ని చట్టంగా జీవో 9 ని విడుదల చేసింది. బీసీలకు స్థానిక సంస్థల తో పాటు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 42 శాతం చేయడాన్నీ జీర్ణించుకోలేని జాగృతి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు హైకోర్టుకు వెళ్లగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చెల్లదని కొన్ని వారాలు హైకోర్టు స్టే ఇచ్చింది. స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు అక్టోబర్ 18న రాష్ట్ర బందును ప్రకటించాయి. దేశవ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగాల,రాజకీయంగా 42 శాతం చేయాలని డిమాండ్



చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని 18న జరిగే బందును జయప్రదం చేయాలని, రాష్ట్రంలోని రైతులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు రాష్ట్ర బంద్ లో పాల్గొని ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహసభ నాయకులు పాల్గొన్నారు.




# ఎంజీఎం పాఠశాలలో వైభవంగా ముందస్తు దీపావళి వేడుకలు

గణపురం రూరల్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ లో శుక్రవారం ఘనంగా దీపాలు వేడుకలు నిర్వహించారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే పండుగల్లో దీపావళి ఒకటి. కులం, మతం, జాతి విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే క్రమంలో భాగంగా మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి పాఠశాల ఆవరణమంతా దేదీప్యమానలంకరణ గా మార్చి, లక్ష్మీదేవి పూజ చేసి విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం లోకకంఠకుడైన నరకాసురుని అధర్మ కృత్యాలను అరికట్టడానికి ఆనాడు సత్యభామ సంహరించిన మాదిరి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నరకాసుర వధ నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ దీపావళి అంటే ''దీపాల వరుస' అని,చీకటిని పారద్రోలి అజ్ఞాన అంధకారాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రకాశింపజేయడమని, దీపం దైవ స్వరూపమని, ప్రతి వ్యక్తి తన జీవితంలో సత్ప్రవర్తన అనే దీపాన్ని వెలిగించాలని తెలియజేసి, స్వీట్ల పంపిణీ తో పాటు, టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి,గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# పేదరిక నిర్మూలన పై న్యాయ సేవ సంస్థ సదస్సు

వరంగల్ లీగల్ :అక్టోబర్ 17; మేజర్ న్యూస్ (సూర్య) అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ ఆదేశాల మేరకు వరంగల్ రంగశాయి పేట లోని, మహిళా స్వశక్తి భవన్ లో పేదరిక నిర్మూలన అంశంపై, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్ పాల్గొని మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో మహిళలు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. నిరక్షరాస్యత, నైపుణ్యాలను సద్విని





యోగం చేసుకోక పోవడం వల్లనే పేదరికం పెరుగుతుంది అని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడడానికి స్వయం ఉపాధి పథకాలను అనుసరించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బలపడి మహిళా సాధికారతకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ దామోదర్, కాకతీయ సేవా సమితి ప్రెసిడెంట్ మండల నరసింహ రాములు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.మల్లారెడ్డి, సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, మహిళా కార్యదర్శి విజయ కుమారి, కరుణాకర్, కేడల పద్మ, జగ్గా రావు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, పూర్ణచందర్, వీరస్వామి, సత్యనారాయణ వివిధ మహిళా సంఘాల గ్రూపులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు ను అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

టేకుమట్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : టేకు మట్ల మండలం లోని రామకిష్టాపూర్ (వి) గ్రామం లో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అచ్చే లచ్చయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి ముఖ్య అతిథి లు గా పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కారు అని, కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్ళీ గ్రామాల్లోకి వస్తే వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ నీలదీయండి. వృద్ధాప్య పెన్షన్ మరియు వితంతు పెన్షన్లు 2000 నుండి 4000 ఇస్తానని ఇప్పటి వరకు ఇయ్యలేదని, వికలాంగులకు 4000 లకు బదులుగా 6000 ఇస్తామని ఇయ్యలేదని, ప్రతి మహిళకు 2500 ఇస్తానని ఇవ్వలేదని, అదేవిధంగా రైతు భరోసా 15000 ఇస్తామని ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం





ఇస్తామని ఇవ్వలేదని, చదువుకునే పిల్లలకు స్కూటీలు ఫ్రీగా ఇస్తామని ఇవ్వలేదని, రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని, సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఒక పని కూడా సరిగా చేయలేకపోయారని అదే కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించారని ఉన్నారు. గ్రామాల్లో ట్రాక్టర్లు డంపింగ్ యార్డులు స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలు నర్సరీలు హరితహారం వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేశారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టె ధైర్యం కూడా కాంగ్రెస్ పార్టీ కి లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల నాయకులు అది రఘు, బందెల నరేష్, పోతన వేణి ఐలయ్య, కొండ్ర ఓదెలు,అచ్చే లచ్చయ్య, లడే నవీన్ కుమార్, అచ్చే కుమారస్వామి, ఎండి అక్రమ్,మంచాల శ్రీనివాస్,చెల్పూరి ఐలయ్య, ఆకునూరి జగన్, సారయ్య, కర్రే శంకర్, పులి రాజేందర్, సురేష్, నాగరాజు, అప్పని స్వామి, గంగయ్య, కిరణ్, మంచాల మల్లేష్,రామగుండం రాజు చేరాలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### యువత ఉపాధి మార్గాల్లో ముందుకు సాగాలి

### ఆలయ నిర్మాణం, మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్

రేగొండ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): పోచమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, యువత ఉపాధి మార్గాల్లో ముందుకు సాగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్సార్) అన్నారు. రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో రూ.పది లక్షల వ్యయంతో సిజీఎఫ్ నిధుల ద్వారా నిర్మించబోయే పోచమ్మ దేవాలయం నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం భాగిర్థిపేట గ్రామంలో బోయిని రాజుకు చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ అనన్య మెడికల్ షాప్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, రంగయ్యపల్లి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని పేర్కొన్నారు. మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ.. యువత ఉపాధి మార్గాలను ఎంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని, చిన్న వ్యాపారం అయినా సమర్థంగా నడిపితే అభివృద్ధికి దారి తీస్తుందని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, వ్యవసాయ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ విజ్జన్ రావు, నాయినేని సంపత్ రావు, పున్నం రవి, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, ఎం.డి. సాబీర్ అలీ, గడ్డం వెంకటస్వామి, నీరటి భద్రయ్య, ఉపేందర్, రఘుపతి, శ్రీను, సంతోష్, సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బందు ను విజవంతం చేయాలి



## ఎమ్మెల్సీ శాసనమండలి

## ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

టేకుమట్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్తో నేడు( శనివారం )రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన బందును వ్యాపార, వాణిజ్య, విద్యా, ఉద్యోగ సంఘాల బీసీ నాయకులతో పాటు అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు అధిక సంఖ్యలో స్వచ్ఛంగా పాల్గొని విజయవంతం చేయాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ, శాసన -మండలి ప్రతి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులతో సమావేశం అయి బందు సంపూర్ణ మద్దతు తెలిపి, బీసీ ప్రజలను భాగసామ్యులను చేసి విజయవంతం చేయాలన్నారు. కేంద్రంలో బీజేపి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి బీసీలను ఓటు బ్యాంక్ గా తమ అవసరాలకు వాడుకుని తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయబద్ధమైన బీసీల రిజర్వేషన్ని రెండు పార్టీలు చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు..

### బాధిత కుటుంబాలకు పరమర్శ

టేకుమట్ల మండలంలోని రామకృష్ణపూర్(టీ) బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ల శ్రీను తల్లి కట్ల లింగమ్మ, దుబ్యాల మాజీ సర్పంచ్ ఉమేందర్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మదుసూదనాచారి పరమార్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశిరెడ్డిపల్లి బీఆర్ఎస్



యువజన నాయకుడు జ క్కుల కిరణ్ భార్య ఆనారోగ్యంతో చికిత్స పొందగా, బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి మదునయ్యకు కంటి ఆపరేషన్ కాగా వారి ఇంటికి వెళ్ళి పరమార్శిచి ఆరోగ్య పరిస్థితిని ఆడిగి తెలుసుక న్నారు.. ఆయన వెంట బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ళ ఆమకృష్ణగౌడ్, యువజన నాయకుడు తోట సాగర్, జక్కుల కిరణ్, బొడ్డు సదానందం, ఒరంగంటి సదాకర్, బొల్లు రమణారెడ్డి, వరదాచారి, లక్ష్మన్, ఒదెల రాజు, కుక్కల తిరుపతి, వాసా ల రవి, యుగేందర్రెడ్డి,రాజేందర్ పోతనవేణ ఐలయ్య, నేరేళ్ళ శ్రీను, సమ్మయ్య, రాజయ్య, బోయిని రజినికాంత్, రాజేందర్, శ్రీను, గట్టు రవి, తదితరులు పాల్గోన్నారు.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య

### మడిపల్లి శ్యాంబాబు మాదిగ

కాటారం, అక్టోబర్ 17 మేజర్ సూర్య న్యూస్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ డిమాండ్ చేశా రు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు కాటారం మండలం తహశీల్దార్ కార్యాలయం లో మండల అధ్యక్షులు మంతెన చిరం జీవి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం , ధర్నా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగలు మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని ఆరోపించారు. జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల



దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని తెలిపారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాల ని,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని కాటారం మండలం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయ కులు నోముల శ్రీనివాస్ మాదిగ, కాటారం మండల ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య , భూపాలపల్లి మండల అధ్యక్షులు సిరి పంగా చంటి మాదిగ, పులికూరి రాజు మాదిగ, తిరుపతి మాదిగ ,శ్రీధర్ మాదిగ, బన్నీ మాదిగ ,వడ్లకొండ సతీష్ మాదిగ, మంతెన రామ కిరణ్ మా దిగ , అక్షయ మాదిగ, ఆతుకూరి రామ్ కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

- బీసీల నోటికాడి ముద్దను లాక్కునే కుట్రలను తిప్పి కొట్టాలి!
- బీసీ సమాజానికి పిలుపు నిచ్చిన ప్రజాసంఘాల జేఏసీ నాయకులు మాదాసి సురేష్
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దామరకొండ కొమురయ్య



ఆత్మకూరు అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసినందుకు నిరసనగా నేడు తలపెట్టిన బీసీ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దామెరకొండ కొమురయ్య ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బంద్ కు సంబంధించిన వాల్ ఫోస్టర్లను వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నాయని కామారెడ్డిలో ప్రకటించినట్లుగా విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో పొందుపరచాలని వారు డిమాండ్ చేశారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కొందరు అగ్రకులాలకు చెందిన వారు ప్రయత్నాలు చేస్తున్నారని వారి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని వారు కోరారు. బీసీలు చేస్తున్న న్యాయబద్ధమైన ఉద్యమానికి ప్రజా సంఘాలు, కుల సంఘాలు, దళిత సంఘాలు మద్దతుగా నిలవాలని నేటి బంద్ లో వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని దవిజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గుండెబోయిన బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ మాదిగ, వివిధ సంఘాల నాయకులు మోరే ఐలయ్య, మాదాసి ఎర్ర సూర్యయ్య, మాదాసి ప్రభాకర్, నాగారపు రాజయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ

- గవర్నమెంట్ పాఠశాలలో అనేక సదుపాయాలు
- ఎంఈఓ రాందాస్



నెల్లికుదురు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో టై బెల్టు బ్యాడ్జీలను అందివ్వడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు మండలంలోని టీక్యా తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శంషుద్దీన్ సురేష్ రెడ్డి ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో అందజేసినటై బెల్ట్ బ్యాడ్జీలను శుక్రవారం మునిగలవీడు జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు స్వప్నతో కలిసి విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకై న్యాయ విజ్ఞాన సదస్సు

- న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉపాధిని కల్పించాలి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలకై చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి దామెర ధీరజ్ కుమార్




దంతాలపల్లి, అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని గున్నేపల్లి గ్రామంలో శుక్రవారం ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని హైకోర్టు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబాబాద్ ఆదేశాల మేరకు తొర్రూర్ మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్, తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి దామెర ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన పై న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన నివసిస్తున్న కుటుంబాలకు ప్రతి సంవత్సరం ఉపాధిని కల్పించడం ద్వారా, నిర్దిష్ట హామీ వేతన ఉపాధి ద్వారా పేదరికం నిర్మూలించడం లక్ష్యంగా భారత ప్రభుత్వం వివిధ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. మానవ పేదరికం అనేది ప్రాథమిక మానవ అవసరాలను తీరస్కరించడం ద్వారా వర్గీకరించబడిన ఒక పరిస్థితని, ఆదాయం మాత్రమే కాదు విద్య, వైద్యం, ఆరోగ్యం, సంరక్షణ, భద్రతలో సమ న్యాయం జరిగినప్పుడే పేదరికం నిర్మూలన జరుగుతుందని అన్నారు. మహిళలు, యువత వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, గృహింస నిరోధక చట్టం, మోటార్ వాహనాల చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పేదరిక నిర్మూలనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాల గురించి ప్రతి ఒక్కరు అవగాహనతో అర్హులైన వారు లబ్ధి పొందాలని, ఎటువంటి చట్టపరమైన సమస్యలు వచ్చిన న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గాంజా కేసుల పాలు కావద్దని, హత్య కేసు కంటే ప్రమాదకరమని గాంజా బారిన పడిన యువత జీవితం నాశనం అవుతుందని, అటువంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. పాఠశాల స్థాయి నుండి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి వార్షిక ఆదాయం సంవత్సరానికి మూడు లక్షల లోపు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత న్యాయ సేవ అందుతుందని అందుకు తొర్రూరు కోర్టును సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, లీగల్ సర్వీస్ ప్యానెల్ లాయర్ నాగరాజు, దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# బీసీ బందు విజయవంతం చేయాలి

- జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల ముఖేష్



మరిపెడ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్(సూర్య): నేడు జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు బీసీలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని, వ్యాపార వర్తక సముదాయాలు అందరూ బీసీ బంద్ కు మద్దతు ఇవ్వాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల ముఖేష్ కోరారు. శుక్రవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ బంద్ బీసీ సమాజ హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం, మరియు 42% రిజర్వేషన్ సాధన కోసం జరుగుతోందన్నారు. ఈ బంద్ విజయవంతం కావడానికి అన్ని వర్గాల ప్రజలు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు, ఎంప్లాయిస్ యూనియన్లు, కార్మిక సంఘాలు, యువజనులు మరియు మహిళలు ఐక్యంగా ముందుకు రావాలన్నారు. బీసీ హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం, బీసీ సశక్తీకరణకు ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తోందన్నారు. బిసిలది న్యాయమైన డిమాండ్ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బీసీల కోసం రాజ్యాంగాన్ని మరోసారి సవరించాలనీ, గతంలో రాజ్యాంగాన్ని 104 సార్లు సవరించారు. ఇప్పటికే 9వ షెడ్యూల్ పై కోర్టులో పదులకొద్ది కేసులు పెండింగ్ లో ఉన్నాయనీ, మళ్లీ కోర్టుకు వెళ్లడంలో ప్రయోజనం లేదు. పార్లమెంట్ ద్వారానే ఇది సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు గంధసిరి కృష్ణ, మామిడాల మునేష్, దుస్స నరసయ్య, రాంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య బీసీ సంఘాల రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్ధతు

కేసముద్రం, అక్టోబర్ 17: స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల ను అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిం చాలని డిమాండ్ చేస్తూ బి సి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 18న చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త బంద్ కు బీజేపి కేసముద్రం మండల శాఖ సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లు శుక్రవారం బీజేపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్, ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి, భువనగిరి ఉపేందర్ లు సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, మహిళా పక్షపాతి ప్రభుత్వం

- రైతులు దళారుల వద్ద నష్టపోవద్దనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ధాన్యం కొనుగోలుకు 23వేల కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం
- ఈ సీజన్ నుండి మద్దతు ధరతో పాటే బోనస్ కూడా రైతుల ఖాతాలలో జమ
- రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



లింగాలఘణపురం అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాలఘణపూర్ మండలం నవాబ్ పేట మరియు నెల్లుట్ల గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం నెల్లుట్ల గ్రామంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరు అయిన కురుమ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా



ఇవ్వకూడదని ఎవరైనా డబ్బులు అడిగితె తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2389రూపాయలు, రెండవ గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు 23వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనుందని, సీజన్ కు 4నుండి 5వేల కోట్ల నష్టాన్ని భరిస్తూ కూడా రైతులకు పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నవాబ్ పేట లోని కోదండ రామ ఆలయ అభివృద్ధికి 1.03,కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపంచినట్లు తెలిపారు వచ్చే శ్రీరామ నవమి నాటికీ పనులు పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సారి రాముల వారి కళ్యాణం నూతన కల్యాణ మండపంలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. నవాబ్ పేటలో మహిళలకు ఎంపీ నిధుల ద్వారా మహిళా మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. లింగాలఘణపూర్ మండల ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు కాలువ ద్వారా నీళ్లు తీసుకు రాగాలిగమని, గోదావరి జలాలతో నవాబ్ పేట రిజర్వాయర్ మొట్ట మొదటిసారి మత్తడి పోయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. నెల్లుట్ల కురుమ కమ్యూనిటీ హాల్ కు మంజూరు అయిన 10లక్షల పనులు పూర్తి అయిన వెంటనే మరో 10లక్షలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. వీటికి తోడు కురుమ సంఘం సభ్యులు కూడా కొంత మొత్తాన్ని ఏర్పాటు చేసుకొని ఫంక్షన్ హాల్ మాదిరి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. అందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బీసీ రిజర్వేషన్లపై బిజెపి ద్వంద్వ వైఖరి వీడాలి

### – కార్యదర్శి గుండగాని మధుసూదన్



మరిపెడ,అక్టోబర్ 17,మేజర్ న్యూస్(సూర్య):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని విడనాడాలని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు. ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆర్డినెన్సు అడ్డుకుంటూ మరోవైపు రాష్ట్రంలో బీసీ జేఏసీ రాష్ట్ర బందుకు మద్దతిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్స్ అమలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని అన్నారు. నేడు జరిగే బందులో బీసీ రిజర్వేషన్ అమలకై పోరాడే బీసీ సంఘాలు పార్టీలు యువజన విద్యార్థి, ప్రజా సంఘాలు,బీసీ మేధావులు,మద్దతు ఇచ్చి బంధు కార్యక్రమంలో పాల్గొనాలని జయప్రదం ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

### – విద్యార్థులలో స్ఫూర్తి నింపిన ఎంపీడీవో
### – 100 శాతం ఫలితాలు సాధించాలన్న ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఉమారాణి







మరిపెడ,అక్టోబర్ 17,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని ఆర్లగడ్డ తండా స్టేజి వద్ద ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్(బాయ్స్)లో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ ఉమారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మరిపెడ ఎంపీడీవో కే.వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్న అవకాశాలు అందిపుచ్చుకొని సూర్యుడిని చేరుకోవాలని లక్ష్యం పెట్టుకొని ప్రయత్నిస్తే కనీసం చంద్రుడిని అయినా చేరుకునే అవకాశం ఉంటుందని విద్యార్థులలో స్ఫూర్తినింపారు. అనంతరం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఉమారాణి మాట్లాడుతూ,తమ కళాశాలలో విద్యార్థుల కోసం అనేక కోర్సులతో పాటు మంచి వసతి,భోజనం,లైబ్రరీ,పోటీ పరీక్షలకు శిక్షణ,క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ,కల్చరల్ యాక్టివిటీస్ వంటి అనేక సౌకర్యాలు ఉన్నాయని,గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని 100 శాతం ఫలితాలు సాధించాలని విద్యార్థులను ఆమె కోరారు. అనంతరం విద్యార్థుల చేత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ దయాకర్,మినీ గురుకులం ప్రిన్సిపాల్ మైతిలి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి, క్యూఏసి డాక్టర్ వి.సరిత,ఏవో భోజ్యా,టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓంకార్ వర్ధంతి సభ



కేసముద్రం, అక్టోబర్ 17: కేసముద్రం మునిసిపల్ కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్లో శుక్రవారం ఎంసిపిఐయు పార్టీ వ్యవస్థాపకులు మద్దికాయల ఓంకార్ 17వ, వర్ధంతి సభను ఎంసిపిఐయు- ఏఐసిటియు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూల మాలను వెన్ను ఎల్లయ్య, బొల్లోజు రామ్మోహన చారి లు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంసీపీఐయు, ఏఐసీటియు కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. ఓంకార్ భూమి కోసం, భుక్తి కోసం ,వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములపై, పెత్తందారులపై ,నిజాం దొరలపై పోరాడిన ధీరుడు అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఓంకార్ అని అన్నారు. ఓంకార్ పేదల పక్షపాతి అని,ప్రజా సమస్యలపై ధారాళంగా గలమెత్తిన ఆయనను అసెంబ్లీ టైగర్ అని పిలిచేవారని అన్నారు. ఐదు సార్లు నర్సంపేట నుండి శాసనసభ్యుడిగా ఎన్నికై కత్తిపోట్లు ,నాటు బాంబులు, తుపాకి తూటాలకు గురైన మృత్యుంజయుడు ఓంకార్ అని కంచ వెంకన్న అన్నారు.ఓంకార్ శ్రామికుల శ్రమజీవి, బహుజనుల స్వప్నం, పోరాటాల యోధుడని ఆయన నేటి, రేపటి తరానికి సైతం ఆదర్శ ప్రాయుడని ఆయన అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతంతో, కమ్యూనిస్టు ఆశయంతో, వామపక్షాల ఐక్యత, సామాజిక శక్తుల సమీకరణ నే కర్తవ్యం గా భావించినాడని ఆయన అన్నారు. ఆర్థిక ,రాజకీయ, సామాజిక, సమానత్వ సాధనకు సాధికారతకు ఆయన పోరాట గొంతు కానీ, శ్రామిక వర్గాల ఆశాజ్యోతి ,సమస్త ప్రజల సమానత్వమే ఆయన నినాదం అని అన్నారు . ఆయన ఆశయ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబి స్తున్న ప్రజావ్యతిరేక విధానాల మీద పోరాటాలు చేయాలని కంచ వెంకన్న అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ధరావతు రమేష్, నేరడ వీరస్వామి, గుగులోతు రాజు,ధరావత్ వీరన్న, గుగులోతు చిన్నరాజు ,ఉప్పలయ్య, పందుల ఎల్లమ్మ , వల్లందాస్ పుష్ప, శ్రీను, సమ్మయ్య ,బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సిజెఐ పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు

# చేసి దేశద్రోహం కేసు నమోదు చేయాలి

- డిప్యూటీ తహశిల్దారు ఎల్ .భాస్కరమూర్తికి వినతి పత్రం అందజేత
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ





ఆత్మకూరు అక్టోబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తహశిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్ భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని. దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి మీద దాడి ఎందుకు చేశారో ? సమాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు.ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని ఆత్మకూరు మండల డిప్యూటీ తాసిల్దార్ ఎల్ .భాస్కర మూర్తి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి వేర్పుల గణేష్ మాదిగ , ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ మాదిగ ,అర్షం అనిల్ ,సిలువేరు ప్రవీణ్ ,మాదిగ శ్రీకాంత్ మాదిగ, పెండేల కరుణాకర్ మాదిగ ,కుమార్ ,పరికి సతిష్ మాదిగ ,ప్రదీప్ మాదిగ, పరికి భాస్కర్ మాదిగ, కుక్క ముడి రాజు మాదిగ, శనిగరం శిరిడి సాయి మాదిగ, మాదాసి సురేష్ మాదిగ, మోరె ఐలయ్య , మామిడి కుమార్. మాదాసి ప్రభాకర్ మాదిగ, మామిడిపల్లి చేరాలు,ఎర్ర సూరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య బీసీ సంఘాల రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు

కేసముద్రం,అక్టోబర్ 17: స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల ను అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించా లని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల రాష్ట్ర వ్యాప్త బంద్ కు మున్నూరుకాపు సంఘం మానుకోట జిల్లా సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మహబూ బాబాద్ జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా గోపిలు శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను రక్షించు కోవడమే ధ్యేయంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 18న బంద్ పాల్గొందామని, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ సాదించే వరకు ఉద్యమ పోరాట%శీ% ఆపొద్దని వారు పిలుపునిచ్చారు.

## అవిభక్త కవలలు వీణా వాణిలకు 23 ఏండ్లు

- ఘనంగా స్టేట్ చిల్డ్రన్ హెూమ్ లో జన్మదిన వేడుకలు





దంతాలపల్లి,అక్టోబర్ 17మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మారగాని నాగలక్ష్మి - మురళీ దంపతుల కుమార్తెలు అవిభక్త కవలలు వీణా-వాణి ల 23 వ జన్మదిన వేడుకలు స్టేట్ హెూమ్ లో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు.తల్లిదండ్రులు నాగలక్ష్మి - మురళీ స్టేట్ హెూం కు వెళ్ళగా తల్లిదండ్రులను చూసిన వీణ-వాణిలు సంతోషంతో ఉప్పొంగి పోయారు. పుట్టినరోజు వేడుకల అనంతరం తల్లి ఒడిలో ఆప్యాయంగా పడుకొని గోరుముద్దలు తింటూ సేద తీరుతూ ముచ్చటించారు. ప్రభుత్వం తమ పిల్లల సంరక్షణ బాధ్యత తీసుకొని మమ్ములను ఆదుకుంటుందని, వాళ్ళ వయస్సు పెరుగుతున్న కొద్ది ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుంది, ప్రభుత్వం మా యందు దయవుంచి వాళ్లకు దగ్గరలో ఉండి చూసుకునే విధంగా ఏదైనా ఉపాధిని చూపించాలని కోరుతున్నారు.

## నేటి బంద్ ను జయప్రదం చేయండి

- వామపక్ష పార్టీల నేతలు మార్తినేని పాపరావు, చొప్పరి శేఖర్, ఆవుల కట్టయ్య,శివారపు శ్రీధర్ పిలుపు



కేసముద్రం,అక్టోబర్ 17: కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని సీపీఐ ( ఎం ) పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఎం సిపిఐయుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీల నేతలు మాట్లాడుతూ..నేటి బందులో బీసీ బిడ్డలంతా పాల్గొనాలని పిలుపు నిచ్చారు.కేంద్ర బిజెపి పై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్లు సాధించామని ముక్తకంఠంతో పిలుపు నిచ్చారు.రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు మోడీ వద్దకు వెళ్లే ధైర్యం లేక బీసీలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం చేసి పంపిన ఆర్టికల్ 9 లో పెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే ఇవ్వాలన్నారు.నేడు జరిగే బందులో బీసీ బిడ్డలంతా ముక్తకంఠంతో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేసముద్రం మండల కేంద్రంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా వామపక్ష పార్టీలు బీసీ సంఘాలను కలుపుకొని నేటి బందులో పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో కమ్యూనిస్టు పార్టీ ల నాయకులు గొడిశాల వెంకన్న, చాగంటి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన

**- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం బాధ్యతను మరిచి జర్నలిజాన్ని అణిచివేయాలని చూస్తుంది**

**ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఈర్రి మల్లారెడ్డి**

**- ప్రజా ప్రయోజనాల కోసం జర్నలిస్టు నిజాన్ని వెలుగులోకి తెచ్చే క్రమంలో కేసులు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే**

**సీనియర్ జర్నలిస్టు కన్నా పరశురాములు**

**- ఇది కేవలం ఒక పత్రిక పై దాడి కాదు మీడియా స్వేచ్ఛపై దాడి**

**ఐజేయు రాష్ట్ర ప్రతినిధి వెంకటస్వామి**



జనగామ టౌన్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ చౌరస్తా వద్ద శుక్రవారం రోజున ఆంధ్రప్రదేశ్లో సాక్షి మీడియాపై జరుగుతున్న దాడులపై అన్ని జర్నలిస్టు సంఘాలు భారీ ఎత్తున కదం తొక్కి, నిరసన ర్యాలీ నిర్వహించారు సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పట్ల ఏపీ ప్రభుత్వం చూపిస్తున్న గమన కాండను తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డు లతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు కార్యక్రమంలో భాగంగా ఐజేయూ జిల్లా అధ్యక్షులు ఈర్రి మల్లారెడ్డి, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజాస్వామ్య బాధ్యతను మరిచి జర్నలిజాన్ని అణచివేయాలని చూస్తుంది అని గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా జర్నలిస్టులపై ఎన్నో అక్రమ నిర్బంధ కేసులు పెట్టారని దేశ నాయకుడు అవ్వాలనుకుంటున్న ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఇలా జర్నలిస్టుల పట్ల బాధ్యత రహితంగా ప్రవర్తించడం ఆయన రాజకీయం మనగడకే ముప్పు వాటిల్లుతుంది అని జర్నలిస్టులను అందరం ఒకతాటిపైకి వచ్చి ధనుంజయ రెడ్డి పట్ల ఏపీ ప్రభుత్వం చూపిస్తున్న పద్ధతిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. జనగామ సీనియర్ జర్నలిస్టు కన్నా పరశురాములు, మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసమే జర్నలిస్టులు నిజాన్ని వెలుగులోకి తెచ్చే క్రమంలో అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అవుతుందని సంఘాలకు అతీతంగా అందరం ఒక తాటిపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జర్నలిస్టు సమాజం పోరాటం చేయాల్సిన పరిస్థితి తీసుకొచ్చిన ఏపీ ప్రభుత్వానికి ఇది ఒక సిగ్గుచేటు అని అన్నారు. ఐజేయు రాష్ట్ర ప్రతినిధి వెంకటస్వామి, మాట్లాడుతూ ఇది కేవలం ఒక సాక్షిపత్రిక పై దాడి కాదు యావత్ మీడియా జర్నలిస్టులపై వారి స్వేచ్ఛపై దాడి మీడియాపై నిర్బంధ కేసులు పెట్టడం ఎంత వరకు సబబు కాదని అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూసా రమేష్ యాదవ్, మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను దాచి పెట్టేందుకు జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం జనం కోసమే జర్నలిస్ట్ అని అన్నారు. ఐ జే యు జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిగెల బిక్షపతి, మాట్లాడుతూ సాక్షి పట్ల ఐక్యత ప్రదర్శిస్తాం ప్రజల కోసం జర్నలిజం కొనసాగిస్తాం సమాజంలో నిఘా నేత్రమై ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉంటూ ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా నిజాన్ని నిర్భయంగా రాస్తూ సమాజానికి సేవ చేస్తున్న మా జర్నలిస్టులపై అనవసరంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం సాక్షి పత్రిక సాక్షి మీడియాపై నిర్బంధ ధమన కాండ ప్రదర్శిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి అక్రమ కేసులు తొలగించాలని అన్నారు. సీనియర్ జర్నలిస్టు కొత్తపల్లి కిరణ్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సాక్షి మీడియాపై సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి, పై జరుగుతున్న దాడులను ఏపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రాలను పాతికేయలు ధైర్యంగా ఒక తాటిపైకి వచ్చి సంఘాలకు అతీతంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఇంత పెద్ద కార్యక్రమానికి సహకరించిన జర్నలిస్టు మిత్రులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు ,ఆనంద్, కెమిడి ఉపేందర్, సీనియర్ జర్నలిస్ట్ తిప్పరపు ఉపేందర్ భాస్కర్ జమాల్ షరీఫ్, ఇంజ మాధవరావు, బండి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ చౌదర్పల్లి ఉపేందర్ ఓరుగంటి సంతోష్, భాస్కర్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచికట్ల రాజేష్, కోశాధికారి నవీన్ చారి, అప్రోజు,బండి శ్రీనివాస్ రెడ్డి, కాసాని ఉపేందర్, ఉపేందర్, భాను, గణేష్, వినయ్, , యూసుఫ్, ఆశిష్, సుప్రీమ్ వేణుగోపాల్, జితేందర్,శ్రీను, ఎజాజుద్దీన్, మోహన్, మనీ, మరియు మంగ శంకర్ మధు జైపాల్ రెడ్డి యూసుప్ రమేష్ ఆశిష్ నరేష్ జితేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కోడూరు శివకుమార్ గౌడ్



బచ్చన్నపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు మరియు మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలుస్తున్న సామాజికవేత్త బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్ మరో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు కర్రే లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి నేనున్నాను అని మనోధైర్యం నింపి ఆర్థికసాయంగా 5000 ఐదు వేల రూపాయలు అందించారు రానున్న రోజుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు కుల సంఘం నాయకులు శివకుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు ఓరుగంటి ఐలయ్య, మల్గ ఆశయ, మల్గ సిద్ధిరాములు, కర్రె నర్సయ్య,గవ్వల బిక్షపతి, కర్ర సిద్ధులు, పోతరాజు బిక్షపతి,చీర నరేష్, చీర వేణు,కర్రె రాజు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట అఖిలపక్షానికి మద్దతుగా మేము సైతం బచ్చన్నపేట ముస్లిం కమిటి



బచ్చన్నపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట దుర్గమ్మ గుడి స్థలాన్ని అక్రమార్కులకు అప్పగించడాన్ని నిరసిస్తూన్న అఖిలపక్షానికి మేము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నమని బచ్చన్నపేట ముస్లీం కమిటి సభ్యులు అన్నారు. 50 ఏళ్లుగా కబ్జాలో ఉన్న బచ్చన్నపేట దుర్గమ్మ గుడి స్థలాన్ని అక్రమంగా అక్రమార్కులకు కేటాయించడం నిరసిస్తూ ముస్లిం కమీటి బచ్చన్నపేట మసీద్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలపక్ష పార్టీలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని తెలిపారు. బచ్చన్నపేట దుర్గమత గుడి స్దలాం విషయం అక్రమంగా కేటాయింపు చేసినవారి పై చర్యలు తిసుకొవాలి. అఖీలపక్షంతో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారితో పాటు వారి మద్దతుగా అన్నీ కార్యక్రమాలలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటి సభ్యులు, సదార్ సమ్ సీర్, మున్నబాయి, గౌస్, అజీం, ఎక్బల్, షబద్దీన్, జహంగీర్, దస్తగిర్, షబ్బీర్, జావేద్, బషీర్, కాజమోయిద్దీన్, సత్తర్, నయుం, ఈసుబ్, సర్వర్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ

**- మండల అధ్యక్షులు కమలాపురం రమేష్**



ఆత్మకూరు అక్టోబరు 17 మేజర్ న్యూస్ (సూర్య):నాగయ్య పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు మంజూరు పత్రం అందజేసి సకాలంలో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులు సంతోషంగా కుటుంబ సభ్యులతో ఉండాలని కోరుకుంటున్నాం. అలాగే అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలపారు. ఎంతో చిత్తశుద్ధితో చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం పై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో దామర మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి మరియు నాయకులు గ్రామ అధ్యక్షులు నేరెళ్ల రమణారెడ్డి , లింగమడుగుపల్లె గ్రామ పార్టీ అధ్యక్షులు కౌడ గాని ప్రసాద్ , నాగయ్య పల్లె ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొన్నె విజేందర్, జినుక అశోక్ ,గిన్నారపు భాస్కర్, మాదాసి శ్రీను ,మాదాసి సుదర్శన్, నాగయ్య పల్లె గ్రామ ఉపసర్పంచ్ పోగుల సుగుణాకర్ రెడ్డి మరియు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# సబ్ స్టేషన్ తనిఖీ చేసిన సి.యం.డి



నర్సింహుల పేట అక్టోబర్ 17 సూర్యా మేజర్ న్యూస్. ముంగిమడుగు సబ్ స్టేషన్ ని తనిఖీ చేసిన సీఎం డి.శుక్రవారం ఉదయం నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ ముంగిమడుగు 33 అండ్11 కెవి సబ్ స్టేషన్ను తనిఖీ చేశారు ఆటోమేషన్ (డి ఎ సి )డేటా అక్విజేషన్ అండ్ కంట్రోల్ (ఆర్ టి ఎఫ్ ఎం ఎస్ ) రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం పనులు జరుగుతున్న వాటిని సిఎండి పరిశీలించారు పనులను త్వరితగతిన పూర్తి చేసి ఎస్ సి ఏడీఏ కు అనుసంధానం చేయాలని మహబూబాబాద్ సూపరంటెండింగ్ ఇంజనీర్ పి.విజేందర్ రెడ్డి ని మరియు శ్రీమతి డి.సునీత డివిజనల్ ఇంజనీరు కన్స్ట్రక్షన్ ని ఆదేశించారు. జిల్లాలో మిగిలిన 33 అండ్11 కెవి సబ్ స్టేషన్లలో కూడా ఆటోమేషన్ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు 33 కెవి ఇంటర్ లింక్ లైన్ల మిగిలిన ఏడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.నర్సింహుల పేట సెక్షన్ కు సంబంధించిన స్టాఫ్ ఈ కార్యక్రమానికి హాజరైనారు వారితో సెక్షన్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈమధ్య పిడుగులు పడి ట్రాన్స్ఫార్మర్లు ఎక్కువగా ఫెయిల్ అవుతున్నాయని పూర్తిస్థాయిలో లేరని ఉన్నవారితో సబ్ స్టేషన్ డ్యూటీ మరియు ఆపరేషన్ పనులు చేస్తున్నవని స్టాఫ్ తెలియజేశారు దానికి సి. యం.డి గారు స్పందిస్తూ ప్రతిచోట స్టాఫ్ ఖాళీలు ఉన్నాయని తొందరలోనే స్టాఫ్ కూడా వస్తారని 11 కేవీ లైన్లో లైటింగ్ అరెస్టర్స్ పెట్టి



ట్రాన్స్ఫార్మర్లను కాలిపోకుండా చూడాలని ఏఈ పాండు ని ఆదేశించారు.స్టాఫ్ తో మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఆన్లైన్లోనే లైన్ క్లియరెన్స్ ఎల్ సి తీసుకొని భద్రత తప్పకుండా పాటించాలని ప్రమాదాలు జరగకుండా ప్రతి పని దగ్గర ఎర్తింగ్ చేసుకుని పని చేస్తే ప్రమాదాలు జీరో చేయవచ్చు అని స్టాఫ్ అందరికీ తెలిపారు ప్రతి గ్రామంలో తిరిగి వినియోగదారుల ఏ సమస్యలైనా వ్రాసుకుని ఏఈకి తెలిపి ఆ సమస్యను త్వరితగతిన అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్లపై ఎక్కువ లోడ్ ఉన్న అదనపు ట్రాన్స్ఫార్మర్లు వేయడం, లూజు లైన్ ఉన్న మధ్య పోలు వేయడం వ్యవసాయ రైతులకు త్వరిత గతిన సర్వీసులు ఇవ్వాలని సీ. యం.డీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ పి.విజేందర్ రెడ్డి బి. రవి డివిజనల్ ఇంజనీరు తొరూరు, శ్రీమతి సునీత డి ఈ ఎం ఆర్ టి అండ్ కన్స్ట్రక్షన్, ఏ ఈ పాండు నర్సింహుల పేట మరియు సెక్షన్ స్టాప్ అందరు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు

### – ఎస్సై పిల్లల రాజు





దంతాలపల్లి, అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఇండియన్ పెట్రోల్ బంక్ వరకు వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను స్థానిక ఎస్సై పిల్లల రాజు ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో గుంతలను చదును చేసి,క్రషర్ మిల్లు నుండి కంకర తెప్పించి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై ఏర్పడిన గుంతల వలన ప్రమాదాలు జరిగాయని,ఆర్ అండ్ బి శాఖ,నేషనల్ హైవే అధికారులను మరమ్మత్తు పనులను చేసి ప్రమాదాల నివారణకు పాటుపడాలని కోరారు.పోలీసులు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేయడంతో రహదారి గుండా ప్రయాణించే మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు కొయ్యడ సురేష్,సలుగు సాయికృష్ణ, యాకయ్య పాల్గొన్నారు.

## నేటి బందును జయప్రదం చేయాలి

### – మాజీ ఎంపీపీ చంద్ర ప్రకాష్



శాయంపేట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవడమే ధ్యేయంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలని అందుకోసం పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు మండల కేంద్రంలో జరిగే కారు ర్యాలీలో పాల్గొని బీసీల ఐక్యతను సమాజానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీ కులాలు 42 శాతం రిజర్వేషన్ సాధించుకోవడం కోసం నిరసన తెలిపేందుకు సమయం ఏర్పడిందని, రిజర్వేషన్ సాధించడంలో ఆలస్యం ఏర్పడితే బీసీ కులాలు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. నేటి బందులో పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చంద్ర ప్రకాష్ కోరారు.

## గవాయి పై దాడిని ఖండిస్తూ

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన




బచ్చన్నపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరుగు నిరసన కార్యక్రమం సుప్రీంకోర్టు చీఫ్ జడ్జెస్ బి ఆర్ గవాయి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షపడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జీలతో విచారణ చేపట్టి ఇలాంటి సంఘటన పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలీ చీఫ్ జడ్జిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిణ దాడిగానే ఉన్నది ఈ దాడిని సమస్త భారతీయులను దుర్భానికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జడ్జిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు,జీర్ణమించుకోలేకపోతున్నాయి అందుకే హమ్ పూరితంగా ఈ దాడికి తెగబడ్డారు కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు



నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి అలాగే దాడికి వెనక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థలో పునరావృత్తం కాకుండా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల నర్సింగరావు మాదిగ పాకాల కుమారస్వామి మాదిగ జిల్లా నాయకులు నల్ల అంజయ్య మాదిగ జింగిటి సుధాకర్ మాదిగ, బిచ్చల నరసింహులు, ,బందారం సురేష్,కొమ్ము శ్రీకాంత్, భాను చింటూ,సంపత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదు వెరిఫికేషన్





నర్సింహుల పేట అక్టోబర్ 17 సూర్యా మేజర్ న్యూస్.పంటల నమోదు వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చందర్. శుక్రవారం జయపురం, బిక్కు తండా మరియు బాసు తండా గ్రామలలో పర్యటించారు. పత్తి, వరి మరియు మిరప పంటలను పరిశీలించారు. రైతులకు బయోపిస్ట్ సైట్స్ అయిన ట్రైకోడెర్మ వీరడి మరియు సిడో మోనాస్ గురించి వివరించారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్, ఏ ఈ ఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- దాడి చేసిన రాకేష్ కిషోర్ పై దేశద్రోహం కేసు పెట్టాలి
- ఎమ్మార్వో సురేష్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్
- శనిగరపు రవీందర్ మాదిగ



కమలాపూర్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి శనిగరపు రవీందర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు లో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిందంటే సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని అన్నారు. దళితుడైన బిఆర్ గవాయ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని మండిపడ్డారు. రాకేష్ కిషోర్ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా ఈ ఘటన మీద సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థలో మరొకసారి జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కమలాపూర్ గ్రామ అధ్యక్షులు కొయ్యడ రమేష్ మాదిగ, బోయిని సంపత్, బిహెచ్పి జిల్లా నాయకులు జనార్దన్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ నాయకులు లచ్చమ్మ, మాట్ల జయ, ఇసంపల్లి స్వామి, పుల్ల సరోజన, పుల్ల సౌందర్య, మాట్ల స్వరూప, ఒస్కుల రత్నం, కుమారస్వామి, అంకిళ్ల రాజమల్లు, అంబాటి భూమయ్య తదితరులు పాల్గొన్నారు



# అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్

- సంకెళ్ళు మోస్తున్న మీడియాకు షోయబ్ స్ఫూర్తి
- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ పాషా
- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో ఘనంగా105 వ జయంతి వేడుకలు

కొత్తగూడ, అక్టోబర్ 17 (మేజర్ న్యూస్ ( సూర్య) : పత్రికాస్వేచ్ఛ,ప్రజాస్వామిక విలువలు కోసం మరియు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన జర్నలిస్టు యోధుడు షోయబుల్లాఖాన్ అని, ప్రస్తుతం మతోన్మాదం దేశమంతటా మరోసారి ప్రజ్వ రిల్లుతున్న ప్రస్తుత తరుణంలో షోయబుల్లా ఖాన్ పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ పాషా అన్నారు.మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించిన షోయబుల్లాఖాన్ 105వ జయంతి సందర్భంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సల్మాన్ పాషా మాట్లడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువు కొని ప్రభుత్వో ద్యోగంలో చేరకుండా ఆదాయం తక్కువైనప్పటికీ జర్నలిస్టు వృత్తిని ఎంచుకున్నాడు. జీ హుజూర్ అనకుండా స్వేచ్ఛగా బతకడమేగాకుండా పదిమందిని చైతన్యపరిచేందుకు పత్రిక రంగమే గొప్పదని తలిచింది. మొదట 'తేజ్' అనే పత్రికలో పనిచేసి నిజాం ప్రభుత్వాన్ని, అధికార వర్గాన్ని విమర్శించడంతో దాన్ని నిషేధించారు. ఇవ్వాళ పత్రికా స్వేచ్ఛర్యాంకింగ్ ల్లో మొత్తం 180 దేశాల్లో ఇండియా 161వ స్థానంలో ఉన్నది. 'రిపోర్టర్స్ విత్ అవుట్ బార్డర్స్' అనే సంస్థ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జర్నలిస్టు రాణా అయూబ్ పోస్టులను ప్రభుత్వ ఆదేశా లకు తలొగ్గి 'ట్విటర్' సంస్థ తొలగించింది. జర్నలి స్టు రవీష్కుమార్, తులసి చందు ఇట్లా వందలాది ప్రశ్నించే వారిని ట్రోలింగ్ చేయడం, కొన్ని చోట్ల భౌతిక దాడులకు గురి చేయడం నిత్యకృత్యమయింది అని, ఇట్లా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్న ప్రస్తుత తరుణంలో దేశ ఐక్యత, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసే, నిజాల్ని వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన వీరుడు షోయబుల్లా ఖాన్ ను మళ్ళీ మళ్ళీ స్మరించుకోవాలని, షోయబుల్లా ఖాన్ హత్య ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, పత్రికా స్వేచ్ఛకు పెద్ద విఘాతం అని,ఆయన చనిపోయి 80 ఏండ్లయిన తర్వాత కూడా ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదాన్ని మీడియా ఎదుర్కొంటున్నది. రాజ్యాంగం మనకు ఆర్టికల్ 19(1)ఎ లో కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతున్నది. ఇట్లాంటి సందర్భంలో వర్కింగ్ జర్నలిస్ట్ లు అంత షోయబుల్లాఖాన్ లాంటి త్యా గధనుల స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి అని ప్రస్తుతం దేశమంతటా రగులు స్తున్న చిచ్చును చల్లార్చాలన్నా, షోయబ్ ఆశయా లు సదా ప్రచారంలో ఉండాలన్నా ఆయన స్మారకంగా ప్రతియేటా 'హిందూ-ముస్లిం' ఐక్యతను కాపాడి, పెంపొందించే ఒక ఉత్తమ జర్నలిస్టుకు తెలంగాణ 'మీడియా అకాడెమి' తరపున అవార్డు ఇవ్వాల్సిన అవసరమున్నది. అంతేగాదు ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరమున్నది,అనిఅన్నారు. ఈ కార్యక్రమం లో ఐజేయూ జిల్లా నాయకులు పాల దుగు శ్రీధర్,జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్,శెట్టి పరుశురాం, మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, దేసు వెంకటేశ్వర్లు ,ప్రచార కార్యదర్శి ప్రేమ్ సాగర్, రాకేష్,శ్రీహరి, ముఖ్య సలాదారులు సునీల్,రాజు కుమార్, శ్రీనివాస్, అశోక్,సుదర్శన్, దేవేందర్, భిక్షపతి, అశోక్,నరేష్ సుధాకర్,వెంకన్న, పాల్గొన్నారు.



## పల్లె దవాఖాన ను అకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ





కమలాపూర్ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని పల్లె దవాఖాన ను హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య కస్మిక తనిఖీ చేశారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందిస్తున్న వైద్యంపై పల్లె దవాఖాన వైద్యురాలు మానస ను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్, ప్రభుత్వం ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెరగడం కోసం గ్రామంలోని గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా ఎలా మోటివేషన్ చేయాలో వివరించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించేలా ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో టీబి, హెచ్ఐవి, లెప్రసీ వంటి వ్యాధులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినాగరాజు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు బండి సదానందం



శాయంపేట,అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య : జాతీయ మానవ హక్కుల సంఘం ముఖ్య నాయకుల సమావేశం శాయంపేట మండల అధ్యక్షుడు ఏదుల రాజశేఖర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐ కె పి సెంటర్లలో సమస్యలను మరియు అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ హనుమకొండ మండల అధ్యక్షులు చల్లగురుగుల కుమార్,సంయుక్త కార్యదర్శి చల్లా ప్రతాప్ రెడ్డి, శాయంపేట మండల ఉపాధ్యక్షులు మారబోయిన అనిల్, ప్రధానకార్యదర్శి రేణుకుంట్ల పృథ్వీరాజ్,సంయుక్త కార్యదర్శి పైండ్ల రజనీకాంత్, ప్రచార కార్యదర్శి కల్లెపు వంశీ, సభ్యులు లక్కం కమలాకర్, ఎదురు జయశంకర్, గుర్రం తిరుపతి,పల్లెబోయిన కార్తీక్, పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన





శాయంపేట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో డాక్టర్ ప్రశాంత్ మానసిక ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మానసిక సమస్యలు, జ్ఞాపకశక్తి లోపం ,పరీక్షల భయం, ఆత్మహత్య ఆలోచనలు, ఒత్తిడి, ఆందోళన ,అతిగా ఆలోచించడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థినిలకు వివరించారు.అలాగే విద్యార్థులకు గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్లను పైన విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. టెలి మానస్ 14416 కు కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం.మాధవి ఉపాధ్యాయినిలు మరియు విద్యార్థినిలు పీహెచ్ సి శాయంపేట హెల్త్ సూపర్వైజర్ మల్లేశం, సి,హెచ్,ఓ విజయ, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న ఐటీడీఏ పాఠశాల



గూడూరు అక్టోబర్ 17 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని బొద్దుగొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చిల్లకండి తండా లో గిరిజన ప్రాథమిక పాఠశాల అస్తవ్యస్తంగా ఉన్నది. చిన్న వర్షానికి చెరువును తలపిస్తూ విద్యార్థులు కూర్చోవడానికి కూడా వీలు లేకుండా పాఠశాల గదిలలో వర్షపు నీరుతో పాటు చేరి ఊట కూడా తొడై విద్యార్థులకు నానా అవస్థలు కలిగిస్తున్నది.ప్రభుత్వాలు పాఠశాల బలోపేతం కోసం చర్యలు తీసుకుంటున్నట్టు ప్రచారం చేస్తూ ఆచరణలో మాత్రం అమలు కావడం లేదనీ ఆ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు.హరినాయక్ అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తన సొంత గ్రామమైన చిల్లగంటి తండాకు బదిలీ అయి పాఠశాలల విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నాడు. పాఠశాల రూపు ే ఖలు ఒక్కసారిగా అతడిని కలచివేసింది. వెంటనే ఉపాధ్యాయులుపాఠశాల ఆవరణ ముందు వర్షపు నీరు రాకుండా 20 ట్రిప్పుల మట్టి పోయించి పాఠశాల గదిలలో అస్తవ్యస్తంగా తయారైన గదుల రూపురేఖలను మార్చి మరమ్మత్తులు చేయించారు. పాఠశాల స్థితిగతులను ఐటీడీఏ పిఓ కు ఎన్నోసార్లు అర్జీ పెట్టినా కూడా పాఠశాలపై కనికరం రావట్లేదనీ ఆ గ్రామంలో చదువుకున్నటువంటి ఐదవ తరగతి విద్యార్థులు పాఠశాలలోకి నీరు రావడం వల్ల బొద్దుగొండ కు వెళ్లాలంటే 4 కిలోమీటర్ల దూరం వెళ్లవలసి వస్తుందని ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన నిర్మాణ పనులు చేసినా కూడా వర్షపు నీరు ఊటగా మారి పాఠశాల గదిలోకి వచ్చి కూర్చోవడానికి చోటు లేకుండా ఇబ్బందికరంగా మారిపోయిందని తెలిపారు. ఇకనైనా ఐటీడీఏ పిఓ, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీ లు పాఠశాలపై కనికరం చూపి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని హరినాయక్ కోరారు.

# పంటల వివరాలు తప్పుగా నమోదు అయితే సరిదిద్దుకోవాలి

### - నడికూడ మండల వ్యవసాయ అధికారి జై సింగ్




నడికుడ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండల పరిధిలోని రైతులు గతంలో తాము పండించిన పంటల సర్వే నెంబర్ ఆధారంగా నమోదు చేసిన వాటిలో తప్పులు ఉంటే సవరించుకోవాలని సెల్ నెంబర్ తప్పుగా ఉంటే తిరిగి వ్యవసాయ శాఖ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని నడికుడా మండల వ్యవసాయ అధికారి జై సింగ్ రైతులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం -2025 కి సంబంధించి మీ యొక్క సర్వే నెంబర్ వారీగా నమోదు చేయబడిన మీ పంటల నమోదు వివరాల జాబితాను మీ యొక్క గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సంబంధించిన క్లస్టర్ ఏఈవోలు ఈరోజు నడికూడా, పులిగిల్ల, కంటాత్మకూర్, చర్లపల్లి గ్రామపంచాయతీల యందు అంటించడం జరిగింది. మిగిలిన గ్రామాలలో కూడా ఇదేవిధంగా రాబోవు రెండు మూడు రోజులలో అంటించడం జరుగుతుంది కావున రైతు సోదరులు మీ యొక్క పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలంటే కచ్చితంగా మీ యొక్క సర్వే నెంబర్లలో మీరు వేసుకున్న పంట నమోదు చేశారో లేదో చెక్ చేసుకోగలరు అదేవిధంగా ఎలాంటి తప్పుగా నమోదు చేసి ఉంటే వెంటనే సంబంధించిన ఏఈఓ లను సంప్రదించి సరి చేసుకోగలరు. పత్తి పంట ఉత్పత్తులను సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం నందు విక్రయించదలచిన పత్తి వేసినటువంటి రైతులు తమ యొక్క మొబైల్ నెంబర్ తప్పుగా ఉన్నట్లయితే లేదా వాడుకలో లేనట్లయితే వ్యవసాయ విస్తరణ అధికారి గారి వద్ద కరెక్ట్ నెంబర్ సరి చేయించుకోగలరు.లేని ఎడల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం నందు మీ యొక్క వివరాలు చూపబడవు. కావున పత్తి పంట అమ్ముకోదలచిన రైతులు తమ యొక్క వాడుకలో ఉన్న మొబైల్ నెంబర్ ను తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారి గారి వద్ద నమోదు చేయించుకోగలరు. మొబైల్ నెంబర్ నమోదు చేయించుకొనుట కొరకు రైతులు తమ యొక్క పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు మరియు తమ యొక్క మొబైల్ నెంబరు ను వెంట తీసుకొని వెళ్లగలరు. రైతులు మొబైల్ నెంబర్ నమోదు చేయించుకునే సమయంలో రైతు యొక్క మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుంది కావున తప్పనిసరిగా మొబైల్ ఫోన్ ను వెంట తీసుకొని మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించ లని ఆయన తెలిపారు.

# స్వర్ణభారతిలో సెర్ప్ బృందంచే సమీక్ష

ఆత్మకూరు అక్టోబరు 17, మేజర్ న్యూస్( సూర్య): శుక్రవారం స్వర్ణ భారతి మండల మహిళా సమాఖ్య ఆత్మకూరుకు సి జి జి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైదరాబాద్ మరియు సెర్ప్ సంస్థ నుండి అధికారుల బృందం (12) మంది ఆత్మకూరు లోని మండల సమాఖ్య ఆర్ జి బి మీటింగ్ నడిచే విధానము, మీటింగ్లో చర్చించే అంశాలు, గ్రామ సంఘాల పనితీరు, బ్యాంకు లింకేజీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు, మరియు సెర్ప్ నుండి అమలయ్యే ఇతర కార్యక్రమాలు, పథకాలు, ఈ మండలంలో ఏ విధంగా అమలు అవుతున్నాయో ఆయా గ్రామ మహిళా సంఘ అధ్యక్షులతో ఇంటరాక్షన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో సిజిజి సెర్పు నుండి అధికారులు, డిఆర్డిఏ నుండి డిపిఎం ఐబి దయాకర్ , ఆత్మకూరు మండల ఎపిఎం సుజాత , ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి రుద్రమదేవి, గ్రామ సంఘాల అధ్యక్షులు సీసీలు రజిని, అరుణ, కుమారస్వామి, రాజు ఎమ్మెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ కు నాలుగు రోజులు సెలవు

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం,అక్టోబర్ 17: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు నాలుగు రోజులు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. ఈనెల 18,19 శని, ఆదివారాలు వారాంతపు సెలవు,20వ, తేదీ సోమవారం నరక చతుర్దశి, 21 మంగళవారం దీపావళి పండుగ (అమావాస్య) సందర్భంగా మార్కెట్ కు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. 22వ తేదీ బుధవారం నుండి మార్కెట్ నందు క్రయవిక్రయాలు యధావిధిగా కొనసాగు తాయని, రైతు సోదరులు విషయాన్ని గమనించి మార్కెట్ సెలవులలో తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డుకు విక్రయానికి తీసుకువచ్చి ఇబ్బందులకు గురి కాకూడదని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు.

# సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

### – డాక్టర్ నాగేశ్వరరావు





మరిపెడ,అక్టోబర్ 17,మేజర్ న్యూస్(సూర్య):సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో కార్డి యోపల్మనరీ రిసెస్సిటేషన్ (సీపీఆర్) పై ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా స్పృహతప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడే పరిస్థితి లేదు లేనప్పుడు గుండె ఊపిరితిత్తుల మధ్యలో రక్త ప్రసరవణ సరిగా జరిపించేందుకు మెదడుకు రక్తప్రసరణ జరిగేలా సిపిఆర్ దోహదపడుతుందని ఆయన తెలిపారు.ఆకస్మిక గుండెపోటు వచ్చినప్పుడు అత్యవసర వైద్య చికిత్స ద్వారా గుండె తిరిగి కొట్టుకునే వరకు సిపిఆర్ మెదడు ఇతర అవయవాలకు ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తాన్ని ప్రవహించేలా చేస్తుంది.గుండె ఆగిపోయినప్పుడు శరీరాన్ని ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తం లభించదు.ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తం లేకపోవడం వలన కొన్ని నిమిషాలలో మెదడు దెబ్బతింటుంది. సిపిఆర్ అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని సిపిఆర్ ఎలా చేయాలో శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్వైసోర్స్ కృష్ణ, సుదర్శన్,లక్ష్మీ కుమారి, మాధవి పల్లె దావఖాన సిబ్బంది సిరి,ఉపేంద్ర,సతీష్, సాయి శ్రీ,సౌజన్య,అఖిల, సరిత,హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎంఎస్ ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బంద్‌ని విజయవంతం చేయాలి

### – బీసీ సంఘాల నాయకులు



నెల్లికుదురు అక్టోబర్17 మేజర్ న్యూస్ (సూర్య) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీ సంఘాలనిర్వహించేభారత్ బంద్ ను విజయవంతం చేయాలని బీసీసంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో బిజీసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీసంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు తీర్పు సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసినస్పెషల్ లీవ్ పిటిషన్ లో సుప్రీంకోర్ట్ తోసి పుచ్చడంతో పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని వివిధ పార్టీల బీసీ సంఘాలు వ్యతిరేకిస్తూ 18వ తేదీన నిర్వహించే బందును వ్యాపారస్తులు,ప్రజలు ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో బీసీ జేఏసీ నాయకులు యాసంరమేష్, పెరుమాండ్ల బాబు గౌడ్, వరిపెల్లి ఉప్పలయ్య, కుమ్మరికుంట్ల మౌనేందర్, బొమ్మెర ఎల్లగౌడ్,సలుగు హనుమంతు,వీరగాని మల్లేశంప్రజాసంఘాల నాయకులు సైదులు, యాకయ్య, సర్దార్ పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, మహిళా పక్షపాతి ప్రభుత్వం
- రైతులు దళారుల వద్ద నష్టపోవద్దనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ధాన్యం కొనుగోలుకు 23వేల కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం
- కొడకండ్లవ్యవసాయమార్కెట్ చైర్మన్ నల్ల అండాలుశ్రీరాములు



కొడకండ్ల,అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని గిర్ని తండా, మొండ్రాయి, పోలకొండ పాకాల, నరసింగాపురం రంగాపురం, గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ ప్రారంభించారు.అనంతరం చైర్మన్ గారు మాట్లాడుతూ సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. కొడకండ్ల మార్కెట్ పరిధిలోని, ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు అవసరమైన,గన్ని బస్తాలు.తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలనీ ఐకెపి సెంటర్ నిర్వాహకులకు సూచించారు.గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యింది. మన ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు, వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు మౌలిక వసతులతోపాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు..ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనర్సయ్య,జిల్లా కార్యదర్శి ధర్మారం బిక్షపతి పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ కొడకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్ ఏఎంసిడైరెక్టర్లు దేశగాని నాగరాజు,వనభోజ రమేష్ బత్తుల వెంకన్న, ఐతే రాజు రాజు, దూలంసతీష్ , కొడకండ్ల యూత్ అధ్యక్షులు, దూదిమేట్ల యాకేష్ యాదవ్, మండల నాయకులు, జక్కుల సంజీవ, ధరావత్ వెంకట్రావు,ఉప్పలయ్య, జలగం సోమయ్య, పనస శ్రీనివాస్, మసురం మనోహర్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు జక్కుల భాస్కర్ ,మహిళా నాయకులు,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాక్షిపై బాబు సర్కారు కుట్రలు

- కల్తీ మద్యం కథనాలు జీర్ణించుకోలేక అక్రమ కేసులు
- సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
- జర్నలిస్టులు ప్రజాసంఘాలు ప్రతిపక్ష నాయకులు నిరసన

దేవరుప్పుల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ దేవరుప్పుల మండల కేంద్రంలోని సాక్షి విలేఖరు నల్ల లక్ష్మీపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు ప్రతిపక్ష నాయకులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలన, దమనకాండపై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తేయాలంటూ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. భావప్రకటనా స్వేచ్ఛకు చంద్రబాబు ప్రభుత్వం తూట్లు పొడుస్తోందంటూ మండిపడ్డారు. నకిలీ మద్యంపై వార్తలు రాస్తే కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనని, భవిష్యత్తులో వార్తలు రాయాలంటేనే జర్నలిస్టులు భయపడే పరిస్థితి నెలకొందని, వార్తలు రాస్తే కేసులు పెట్టడం చాలా దారుణమని, అన్ని వార్తా సంస్థలను ఒకేలా చూడాలని, నకిలీ మద్యం తాగితే మనుషులు చనిపోరా?. నకిలీ మద్యంపై వార్తలు రాస్తే రిపోర్టర్లు, ఎడిటర్లను కేసులతో వేధిస్తున్నారని, నకిలీ మద్యాన్ని కుటీర పరిశ్రమగా మార్చారని రాయడం తప్పా?. నకిలీ మద్యం తప్పని రాయడం కూడా మీకు తప్పేనా?. నకిలీ మద్యం మంచిదే అని ప్రభుత్వం చెబుతోందా?. ఇప్పటికైనా ప్రభుత్వం సాక్షిపై కక్ష సాధింపు సరికాదని జర్నలిస్టులు, మీడియా సంస్థలను ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, లేని పక్షంలో జర్నలిస్ట్ సంఘాలు ప్రజాసంఘాలు ప్రతిపక్ష నాయకులు ఏకమై పోరాడుతాయంటూ హెచ్చరించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ సిపిఎం (ఐ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ సిపిఐ జిల్లా రైతు సంఘం నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి బీఎస్పీ రాష్ట్ర నాయకులు చింత ఏకలవ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నరసింహులు నాయకులు రాంసింగ్ నాయక్ రాజన్న నాయక్ గండిపెల్లి యాకయ్య పయ్యావుల గొడిశాల రాముల బిక్షపతి జర్నలిస్టులు విజయ్ కుమార్ సందీప్ గోవర్ధన్ సోమేష్ సారయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

– మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్



గూడూరు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు శుక్రవారం రోజున మండలంలోని రాములు తండా, చిర్రకుంట, పొనుగోడు, గ్రామాలకు చెందిన రైతులు నకిలీ విత్తనాలు వచ్చాయని ఫిర్యాదు చేయడంతో ఆ రైతుల వరి పంటలను పరిశీలించి వరి పంటలో నాణ్యత లోపించడంతో పాటు థాలు గింజలు ఉండడం గుర్తించారు వరి విత్తనాలను విక్రయించిన డిస్ట్రిబ్యూటర్ తో పాటు రైతులతో పంట పరిశీలన చేశారు ఈ విషయంపై జిల్లా అధికారికి సమాచారం ఇస్తూ నకిలీ విత్తనాలు అయితే విక్రయించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నకిలీ విత్తనాల గుర్తించడం కోసం శాస్త్రవేత్తలతో పాటు జిల్లా అధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# నేటి బందును జయప్రదం చేద్దాం

– బీసీ సెల్ మండల అధ్యక్షులు కాశబోయిన గణేష్



దేవరుప్పుల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నేడు చేపట్టబోయే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్ పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల, బలహీన వర్గాల నాయకులకు కాడబోయిన గణేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గ ప్రజల హక్కు 42 శాతం రిజర్వేషన్ మనకు రావాలని మన హక్కు సాధించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమంలో ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు కలిసి ఒక్కటిగా ముందుకు రావాలన్నారు. మన హక్కు మనకు మన భావితరాల కోసం చేసే ఉద్యమం మన రాబోయే తరాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు 42 శాతం రిజర్వేషన్ కొరకు ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీసీ జనగణ నిర్వహించింది బీసీల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో చైతన్యం కోసం కృషి చేస్తుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలన్న డిమాండ్ ను బలంగా వినిపిద్దామని అన్నారు. బీసీల గౌరవం కోసం కాంగ్రెస్ తో ఒక్కటవుదామని కాడబోయిన గణేష్ పిలుపునిచ్చారు.

# కవితను కలిసిన అమ్మ అశోక్



శాయంపేట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ శుక్రవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో జాగృతిని బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జాగ్రత్త చేపట్టబోయే కార్యక్రమాలను ముందుండి విజయవంతం చేస్తానని, ప్రజల్లో జాగృతిపై అవగాహన కల్పించి, ముందుండి నడిపిస్తూ ప్రజల్ని చైతన్య పరుస్తానని అన్నారు. జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగుజాడల్లో నడుస్తూ తన చివరి రక్తపు బొట్టు వరకు జాగృతి కార్యకలాపాలలో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు.

# నేటి బీసీ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపు

## – బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ని సుప్రీంకోర్టు, హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని, అభివృద్ధి నిరోధకమని, వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, బస్సులు రవాణా వ్యవస్థ స్వచ్ఛందంగా బంద్ పాటించాలని పిలుపునిచ్చారు.

# మెపా(మెపా) జనగాం జిల్లా కమిటి ఎన్నిక





జనగామ టౌన్ అక్టోబర్ 17మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్న మెపా మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ ఎన్నికల పరిశీలకులు గోనెల విజేందర్ ముదిరాజ్ మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) ఆశయ సాధన లో విద్య ఉద్యోగ సాధికారత కోసం నిత్యం ముదిరాజ్ జాతి ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే క్రమంలో జనగామ జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా )రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ తెలిపారు శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో దండు నర్సింహులు ముదిరాజ్ అధ్యక్షతననిర్వహించిన సమావేశంలో జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బిగోనెల విజేందర్ ముదిరాజ్ వ్యవహరించారు. రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలోజనగామ జిల్లా మెపా అధ్యక్షుడిగా దండు నర్సింహులు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా నీల గోపాల్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు గా కాగితాల మల్లికార్జున్,జనిగల సత్యనారాయణ, దండు రాజు,దాసరి రామ్ నర్సయ్య ముదిరాజ్ గౌరవ అధ్యక్షులు జడల శ్రవణ్ కుమార్ ముదిరాజ్ కార్యదర్శులు గా కుక్కల ఎల్లేష్,ఈర్ల వెంకటేష్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులుగా కుక్కల ఎల్లేష్ ఈర్ల వెంకటేష్ ముదిరాజ్ లు ఎన్నికయ్యారు ఈకార్యక్రమంలో రాజు రమేష్ రాకేష్ రాజశేఖర్ కిట్టు సోమయ్య నర్సయ్య లు పాల్గొన్నారు.

# 21వ తేదీన దీపావళి పండుగను జరుపుకోవాలి

## – వేద పండితులు కపిలవాయి కృష్ణమూర్తి



నెల్లికుదురు అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య) అక్టోబర్ 21వ తేదీన దీపావళి పండుగ చేసుకోవాలని శ్రీరామగిరి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు కపిలవాయి కృష్ణమూర్తితెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ సౌరమాన శాస్త్రం ప్రకారం20వ తేదీ సోమవారం రోజున నరక చతుర్ధశి,21వ తేదీ మంగళవారం అమావాస్య సాయంత్రం నాలుగు గంటలవరకు ఉన్నందున దీపావళి, కేదారేశ్వర వ్రతాలు చేసుకోవచ్చునని, 22 బుధవారం రోజున నోము ఎత్తుకోవచ్చని అన్నారు. ప్రజలందరూ లక్ష్మీదేవి కటాక్షాన్ని పొందుతూ సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు.

# బిసి బంద్‌ను జయప్రదం చేయండి

## – కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్



దంతాలపల్లి,అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో నేడు చేపడుతున్న బిసి బంద్ ను జయప్రదం చేయాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, కేంద్రం మెడలు వంచి బిసి రిజర్వేషన్లు సాధించుకుందామని కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలని కోరారు. బిసి సమాజం హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమం న్యాయమైనది. బిసిల గళం వినిపించేందుకు, సమాన హక్కులు సాధించేందుకు,సమాజంలో సమానత్వం, న్యాయం కోసం మనమందరం కలసి ఈ ఉద్యమానికి బలంగా అండగా నిలుద్దాం అన్నారు. వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా,మండల నాయకులు,కార్మికులు మేధావి వర్గాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం





బచ్చన్నపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కర్రె నరేష్ దీనస్థితి చూసి చలించి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన, కట్ట లేని స్థితిలో నరేష్ కుటుంబ ఉందని తన సొంత ఖర్చులతో ఇంటిని నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి. ఇటీవల పలు రకాల అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ యొక్క దీన స్థితి గతిని ప్రచురించిన పత్రికలు,పలు రకాల సామాజిక మాధ్యమాలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి స్వయంగా కర్రె నరేష్ యొక్క స్వగృహానికి వెళ్లి నరేష్ ను పరామర్శించి, నరేష్ కు పలు రకాల హామీలు ఇచ్చారు. అందులో భాగంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తన స్వంత నిధులతో నరేష్ కు మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లును పూర్తిగా నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చి,అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రశాంత్ రెడ్డి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండకింది హరిబాబు ,బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, సీనియర్ నాయకులు జిల్లా సందీప్ ,దళిత రత్న అవార్డు గ్రహీత దత్రపు నరేష్ , బచ్చన్నపేట మాజీ ఉపసర్పంచ్ హరికృష్ణ , అలింపూర్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు , కేసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ బందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు

## – సిద్దన రమేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



చెన్నారావుపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బీసీ బంధుకు బీసీ సంఘాల పిలుపు మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీసీలు అభివృద్ధి సాధించాలని సామాజికంగా రాజకీయంగా విద్య లో అధిక ప్రాధాన్యత బీసీలకు కల్పించాలని పార్లమెంటులో ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పోరాడారు ..మొదటి నుండి బీసీల అభ్యున్నతికి పాటుపడాలని బీసీల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని మా నాయకుడు రాహుల్ గాంధీ గారు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గవర్నర్ వద్దకు బిల్లును పంపితే ఇప్పటివరకు బిల్లు పెండింగ్లో పెట్టారని ఆయన అన్నారు.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల 42 శాతం బిల్లుని రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లుని పాస్ చేయించాలని డిమాండ్ చేశారు..దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీ బీసీ ల పట్ల కపట ప్రేమ సవితి తల్లి ప్రేమ కురిపిస్తుందని ఆయన అన్నారు..10 ఏళ్ళు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లని 10 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్దేనని ఆయన అన్నారు..బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే డిల్లీ వేదికగా కొట్లాడాలని బి ఆర్ ఎస్ నాయకులను డిమాండ్ చేసారు..

# బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు

## – మండల అధ్యక్షుడు రామకృష్ణ



శాయంపేట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: నేటి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు తెలుపుతుదని బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నేటి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బందుకు పార్టీల కచ్చితంగా నాయకులు పాల్గొనాలని, అన్ని వర్గాల ప్రజలు, పాఠశాలలు, కాలేజీలు,పెట్రోల్ బంకులు, ఇతర వాణిజ్య వ్యాపార సముదాయాలు, ప్రజలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తిని అమ్ముకోవచ్చు

## – మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్



గూడూరు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): పత్తి పంట సాగు చేసిన రైతులు తమ ఉత్పత్తిని అమ్ముకొనుటకు, కపాస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే స్లాట్ బుకింగ్ చేసుకొని, అమ్ముకొనుటకు అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలంటే, రైతులు ముందుగా వారు సాగు చేస్తున్న పంట వివరాలను మీ క్లస్టర్ ఏఈవో దగ్గర విధిగా నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని పంట వివరాలను నమోదు చేసుకునే క్రమంలో ఓటిపి కొరకు రైతులు సరిగా పనిచేస్తున్న ఫోన్ నంబరు ఇవ్వవలసి ఉంటుందని ఒకవేళ ఏఈవో ఇప్పటికే మీ పత్తి పంట వివరాలను నమోదు చేసి ఉన్నట్లయితే, ఒకవేళ మీ ఫోన్ నంబరు తప్పుగా నమోదు అయ్యుంటే, మీ ఏఈఓ గ దగ్గర సరి చేయించుకోవాలని వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, పత్తి పంట నమోదు వివరాలలో మీ యొక్క ఫోన్ నెంబర్ సరిచేయుటకు కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానం మరియు స్లాట్ బుకింగ్ చేయు విధానం గురించి రైతులకు తెలియపరచడం కొరకు 17.10.2025 నుంచి 24.10.2025 వరకు (19-20 సెలవు రోజులు మినహాయించి) ఏఈఓ గారు మీ గ్రామాలకు వస్తున్నారని ఏయే రోజు, ఏయే గ్రామాలకు వస్తున్నారు అనే సమాచారాన్ని మీకు ముందుగానే తెలియజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పత్తి పంట సాగు చేసిన రైతు సోదరులందరూ సద్వినియోగ పరచుకోవాలని ఆయన అన్నారు.

# చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి అనాగరికం


## - ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా
## - తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత



దేవరుప్పుల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయిపై దాడి అనాగరికమని దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నరసింహులు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం దేవరుప్పుల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ధర్నా నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ ఆడెపు అండాలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పడమటింటి నరసింహులు మాట్లాడుతూ సీజేను అవమానించిన నిందితులను అరెస్ట్ చేయకపోతే దేశంలో సామాన్య దళిత ప్రజలకు రక్షణ, గౌరవం ఎక్కడ ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందని అన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులు ఉన్నత స్థానాల్లో కూర్చోవడం కొంతమందికి గుట్టడం లేదని అందుకే ఈ దాడికి తెగబడ్డారని ఇది కేవలం జస్టిస్ పై దాడి మాత్రమే కాదు దేశ న్యాయవ్యవస్థ మీద ప్రజాస్వామిక స్ఫూర్తి మీద అన్నిటికన్నా ప్రధానంగా రాజ్యాంగం మీద ఈ దాడి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొంగరి రాములు ఎమ్మార్పీఎస్ నాయకులు జోగు సుదర్శన్ జోగు మధుసూదన్ జోగు కిరణ్ బట్ట యాదగిరి బట్ట కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుంటి కిషన్





నర్సంపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు ప్రమాదంలో వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ గుంటి రజనీ భర్త గుంటి కిషన్ కు తీవ్ర గాయాలయ్యాయి. వ్యక్తిగత పనిపై హైదరాబాదుకు వెళ్లి తిరిగి నర్సంపేటకు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.మచ్చాపూర్ శివారులోని అపెక్స్ కాలేజీ దగ్గర గురువారం అర్ధరాత్రి ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ కొన్నట్లు సమాచారం. కారు డ్రైవింగ్ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ భర్త గుంటి కిషన్ కు రెండు కాళ్లు రెండు మూడు చోట్ల విరిగిపోయినట్లు సమాచారం. పక్కటెముకలకు సైతం గాయాలైనట్లు తెలుస్తోంది. ట్రీట్మెంట్ కోసం వరంగల్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి కిషన్ ను తరలించారు.అతని ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# బీ.సీ బంద్ ను విజయవంతం చేయాలి

## - తక్కళ్లపెల్లి రవీందర్ రావు



నర్సంపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): బీ.సీ లకు రాజకీయ,విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని రేపు తలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రేపు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రేపటి బంధు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుతో బంధు కార్యక్రమంలో పాల్గొంటుంది ఈ సందర్భంగా వివిధ వాణిజ్య వ్యాపార వర్గాలకు బంద్ మద్దతు పలకాలని కోరుతున్నాం బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ కార్యక్రమంలో ప్రతి బీసీ బిడ్డలు పాల్గొని విజయవంతం చేయాలని రవీందర్ రావు విజ్ఞప్తి చేసారు

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు



నర్సంపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని ముందస్తు దీపావళి ఉత్సవాలను జరుపుకోవడం జరిగిందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమనికి ప్రిన్సిపల్ కె అమర్నాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పురాణాల ప్రకారం దీపావళి పండుగ జరుపుకోవడానికి అనేక కథలు ఉన్నప్పటికీ అవన్నీ కూడా చెడుపై మంచి సాధించే విజయంగా చీకట్లను పారదోలే వెలుగుల అజ్ఞానంపై విజ్ఞానం సాధించే విజయానికి గుర్తుగా దీపావళి పండుగను జరుపుకుంటారని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీవిద్య, శ్రీధర్, డిజిఎం చేతన్, ఏ జీ ఎం పద్మాకర్ ,అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్ , జోనల్ నాసా ఇంచార్జ్ రాజ్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు





తరిగొప్పుల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వం సూచించిన విధంగా స్టూడెంట్ హెల్త్ కార్డు ప్రొఫైల్ ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు వినియోగించుకోవాలని డాక్టర్లు సూచించారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రేసింగ్ 2047 లో భాగంగా విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి దిక్సూచి స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డును విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ మరియు అసిస్టెంట్ వేణు ,మంగ స్పెషల్ ఆఫీసర్ సునీత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు



తరిగొప్పుల సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : పశువులు గాలి కుంట వ్యాధికి గురికాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ జిల్లా పశువుల అధికారి డాక్టర్ సారంగపాణి మరియు డాక్టర్ శకాంక్ రెడ్డి అన్నారు తరిగొప్పుల మండల కేంద్రంలోని కనీల కుంటలో శుక్రవారం రోజున గాలికుంట నివారణ కొరకు పశువులకు టీకాలు వేశారు అనంతరం ఇట్టి కార్యక్రమాలు ఉద్దేశించి జిల్లా డాక్టర్లు మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పశువులు ఈడుసుకపోవడం అనారోగ్యం గురి కావడం వల్ల పాలు తక్కువగా ఇస్తుందని పశువు బలహీనంగా తయారవుతుందని వారు తెలిపారు 156 పశువులు 70 గేదెలకు ముందస్తుగా టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మూల నాగరాజు గోపాల మిత్ర సభ్యులు పాండ్యాల మహేష్ రాచకొండ రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# బాధితులకు మాజీ మంత్రి పరామర్శ



కురవి అక్టోబర్ 17,మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం లింగ్య తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాదావత్ లక్ష్మణ్ ,బానోత్ కిషన్,బాదావత్ బాలకిషన్ లను మాజీ మంత్రి రెడ్యానాయక్ శుక్రవారం పరామర్శించారు .ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కురవి మాజీ ఎంపీపీ గుగులోతు పద్మావతి,యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ బాదావత్ రవి నాయక్, సీనియర్ నాయకులు బాదావత్ రూప్లా నాయక్,బాదావత్ రామకృష్ణనాయక్, వెంకన్న నాయక్, యుగేందర్ నాయక్, పండరి నాయక్, రవి నాయక్,సేవ్య నాయక్, భరత్ నాయక్ ఉన్నారు.

# బిసి బంద్ కు లంబాడి జెఏసీ మద్దతు

## - జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉదయ్ సింగ్



నర్సంపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): బీసీ సంఘాల జెఏసీ బిసి రిజర్వేషన్ల పై తెలంగాణ బంద్ కు లంబాడి జేఏసీ మద్దతు ప్రకటిస్తున్నామని లంబాడి జెఏసీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ ఉదయ్ సింగ్ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,బిసి జెఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను కలిసి ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ డిక్లరేషన్లు ప్రకటించి ఇప్పటి వరకు అమలు చేయలేదని అదేవిధంగా బిజెపి కూడా దోబూచులాడుతూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఈ బందలో లంబాడి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి జేఏసీ నాయకులు తేజవత్ వాసు నాయక్, భూక్యా జగన్ నాయక్, కిషన్ నాయక్,బిసియూత్ జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్, బీసీ పట్టణ ఉపాధ్యక్షుడు శ్యామ్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు

**-ఆయిల్ పామ్ సాగు తో అధిక దిగుబడులు**
**- జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న**




కురవి అక్టోబర్.17మేజర్ న్యూస్ (సూర్య): ఆయిల్ పామ్ సాగు పై గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నామని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు.శుక్రవారం సీరోలు మండలంలోని తాళ్ల సంకీస గ్రామంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సహకారంతో రైతు ప్రతాపని పుల్లయ్య ఆయిల్ పామ్ తోటలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల, ఉద్యాన పరిశోధన స్థానం మల్యాలకు చెందిన అధికారులు, శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మరియన్న మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగు తో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు .అనంతరం మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బి. క్రాంతి కుమార్, సుహాసిని రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలిపారు. కోరమండల్ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పి. భాస్కర రెడ్డి మాట్లాడుతూ రైతులు సిఫారసు చేసిన మోతాదులో బోరాన్, మెగ్నీషియం, అమ్మోనియం సల్ఫేట్, డి. ఎ. పి. డ్రిప్ ద్వారా వాడాలని సూచించారు. కోరమండల్ వారి సిటీ కంపోస్ట్ తదితర ఉత్పత్తులను రైతులు ఉపయోగించుకొని నాణ్యమైన దిగుబడులు పొందాలని తెలిపారు.ప్రభుత్వం కల్పించే ఎకరానికి మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం మరియు అంతర పంటలకు యాభై వేలు రాయితీ పొంది ఆయిల్ పామ్ తోటలు నాటాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.కార్యక్రమం లో ఆత్మ చైర్మెన్ ఎన్. సుధాకర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ బి.క్రాంతి కుమార్, అసిస్టెంట్ సెరికల్చర్ అధికారి సుహాసిని, సీరోల్ ఎ.ఈ.ఓ రమేష్ ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి అధికారి సి.హెచ్.రాములు, కోరమండల్ ఇంటర్నేషనల్ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# బంద్‌కు అందరూ సహకరించాలి

**- దేశగాని హరగోపాల్ గౌడ్ ఎన్ఎస్‌యు ఐపాలకుర్తి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు**



కొడకండ్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయగలరు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు జన గణన నిర్వహించి బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక.ఆర్థిక.విద్య. ఉపాధి. రాజకీయం బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాల్లో రాణించాలని లిరాహుల్ గాంధీ లి ఇచ్చిన మాట కు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది. కానీ కేంద్ర లో బిజెపిప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుపడుతుంది కావున బీసీ సోదర సోదరీమణులారా శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిల్లు 42 శాతం రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని లి బంద్ కు పిలుపునివ్వడం జరిగింది కావున నా ప్రాణ సమానులైన తెలంగాణలోని కార్మిక సోదర సోదరీమణులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు.

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పురావస్తు శాఖ సంచాలకులు





ఆత్మకూరు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జునరావు కుతాడి శుక్రవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో ఉన్న రాష్ట్ర రక్షిత కట్టడమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఆలయాల స్థితిగతులను పరిశీలించిన అనంతరం, వాటి అభివృద్ధి కోసం పురావస్తు శాఖ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు పర్యాటకులకు ఆలయాల చరిత్ర తెలియజేసే విధంగా సైన్ బోర్డులు, వివరణాత్మక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా, ఆలయ గోడలపై ఉన్న వైట్‌వాష్‌ను వెంటనే రసాయనిక శుద్ధి (కెమికల్ క్లీనింగ్) చేసి, శిల్ప సంపదను మరియు చరిత్రను భక్తులు, పర్యాటకులు స్పష్టంగా చూడగలిగేలా చేయాలని ఆదేశించారు. ఈ దేవాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసిన తర్వాత సంచాలకులు ఈ దేవాలయం యొక్క అభివృద్ధికి కావలిసిన ఆర్థిక పరమైన అంచనాలను తయారు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులతో పాటు ఉపసంచాలకులు డాక్టర్ పి. నాగరాజు, ఎన్. నర్సింగ్ నాయక్, సంచాలకుల పి ఏ. సాయి కిరణ్ మరియు ఆలయ పూజారి గందే సంపత్ , మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మండల అధికార ప్రతినిధి ఎం ఏ . అబ్దుల్ గఫూర్,మారపెల్లి రాజన్న,కమిటీ అధ్యక్షులు నిమ్మల నాగరాజు,ఉపాధ్యక్షులు మత్తి వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి దేశావత్ రాజేందర్, నూతన గంటి సతీష్, ఓన్నాల చిన్ని,వటుకుల రవీందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో విస్తరిస్తున్న విష జ్వరాలు

**- వైద్యం కొరకు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు రోగుల పరుగు**
**- వైద్య పరీక్షల పేరా రోగులను నిలువు దోపిడి**
**- అవసరం లేకున్నా సీటీ స్కాన్ ఎమ్మారై పరీక్షలు**



నడికుడ అక్టోబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలో గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న వర్షాలు వాతావరణంలో మార్పు మూలంగా ప్రజలు విష జీవనంజ్వరాలతో పాటు ఇతర వ్యాధులతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్థిక స్తోమత లేనివారు రోజు వ్యవసాయ కూలీపై జీవనం సాగిస్తున్న నిరుపేదలు గ్రామాలలో నివసిస్తున్న ఆర్ఎంపీ వైద్యుల వరకు వెళ్లి మందులు తీసుకుని వచ్చి ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. పరపతి ఆర్థిక పరిస్థితి ఉన్న వారు జ్వరాల బారిన పడిన రోగులు సమీప పరకాల తో పాటు జిల్లా కేంద్రమైన వరంగల్ లో ప్రైవేట్ ఆస్పత్రిలో వెళు_న్నారు. వరంగల్ హనుమకొండ లోని కొందరు సూపర్ స్పెషాలిటీ ప్రచారమైన డాక్టర్లు తమ వద్దకు వచ్చిన రోగ నిర్ధారణ పరీక్షలు ఎమ్మారై సిటీ స్కాన్ లాంటి పరీక్షలు చేయిస్తూ రోగులను నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని రోగులకు సంబంధించిన బంధువులు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న కార్పొరేటర్ డాక్టర్లు గ్రామాల్లోని ఆర్ఎంపి పి.ఎం.పి లతోపాటు పలువురు ఏ జంటను ఏర్పాటు చేసుకొని తమ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స పరికరాలు మెరుగైన వైద్యము అందిస్తామని రోగులను తమ వద్దకు వచ్చే విధంగా చర్యలు చేపట్టినట్లు ఆరోపణ వస్తున్నాయి. కమిషన్లకు అలవాటుపడ్డ గ్రామంలోని కొందరు ప్రైవేటు వైద్యులు ఆర్ఎంపీ డాక్టర్లు నాలుగు మూడు నాలుగు రోజుల నుండి తను మందులు ఇస్తున్నామని అయినప్పటికీ రోగము తగ్గడం లేదని వరంగల్లోని సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించుకుని మందులు తీసుకొని వచ్చినట్లయితే తగ్గుతుందని వరంగల్ కు పోతే ఆరోగ్యం కుదుటపడుతుందని నమ్మవలకడంతో వారి మాటలు నమ్మి రోగులు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి 10 నుండి 20వేల వరకు ఖర్చు చేసి వైద్యం చేయించుకునే పరిస్థితి వచ్చిందని రోగులతో బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ వైద్యులు విష జ్వరాలు వచ్చినప్పుడు వాతావరణం మార్పులు సంభవించిన సమయంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందించేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందించాలని పలువురు కోరుతున్నారు

